

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 22 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 15


### రైతులకు ఇబ్బందులు లేకుండా

# ధాన్య సేకరణ పూర్తి చేయాలి

- ఈ సీజన్‌లో 5.37 మెట్రిక్ టన్నుల వరి సాగు
- 4.03 లక్షల టన్నుల ధాన్యం రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే అవకాశం
- అవసరాన్ని బట్టి కొనుగోలు కేంద్రాలు పెంచుతాం
- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**తల్లాడ, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్య సేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని తల్లాడ మండలం మిట్టపల్లి క్లస్టర్ రేజర్ల కొనుగోలు కేంద్రంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల కోసం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, వారి సంక్షేమం కోసం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. పుష్కలమైన సాగు నీరు, ఉచిత నాణ్యమైన విద్యుత్తు అందించడంతో జిల్లాలో గతంలో కంటే వరి సాగు చాలా పెరిగిందన్నారు. అధికారుల అంచనాల ప్రకారం ఈ సీజన్ లో 5.37 మెట్రిక్ టన్నుల సాగు చేశారని, ఇందులో 4.03 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే అవకాశం ఉందని అన్నారు. అంచనాలకు అనుగుణంగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 230 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరాన్ని బట్టి ఇంకా కొనుగోలు కేంద్రాలను పెంచుతామని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కల్పిస్తోందని రైతులకు వివరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో స్వేచ్ఛగా అమ్ముకోవచ్చని, అందుకు అధికారులు 2లో...

# రంజాన్ ఈద్ నమాజ్ కు సర్వం సిద్ధం



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 21 (మనంప్రతినిధి):** రంజాన్ పండుగ సందర్భంగా కొత్తగూడెం ఈద్గ లో రంజాన్ పండుగ నమాజ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అహలే సున్నత్ జమాత్ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ఈద్గ ఖబ్రిస్తాన్ మేనేజింగ్ కమిటీ భాధ్యులు యం.ఏ.రజాక్ తెలిపారు. కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో, పండుగ ఏ రోజు జరిగిన సరే ముస్లిం ప్రజనికానికి ఈద్గ లో నమాజ్ కోసం ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రజాక్ తెలిపారు. కొత్తగూడెం ఈద్గ లో ఉదయం 8:30 నిమిషాలకు నమాజ్ ప్రారంభం అవుతుందని, మహ్మద్ రఫీఉద్దీన్ ఇమామ్ గా వ్యవహరిస్తారని కమిటీ భాధ్యులు తెలిపారు. ఈ సమావేశంలో అహలే సున్నత్ జమాత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉర్దూ ఘర్ ఛైర్మన్ యస్కే. అన్వర్ పాష, అహలే సున్నత్ జమాత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, కొత్తగూడెం మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ యఖుబ్, అహలే సున్నత్ జమాత్ జిల్లా ప్రధాన కార్యదర్శి యఖుబ్ ఖాద్రి, అహలే సున్నత్ జమాత్ జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ గౌస్ మోయినుద్దీన్, అహలే సున్నత్ జమాత్ సెక్రటరీ జనరల్ మహ్మద్ అలీమ్ ఉద్దీన్, అడ్వకేట్ మహ్మద్ సాదిక్ పాషా, అమీర్ ఖాద్రి, హుస్సేన్ ఖాన్, సయ్యద్ యఖుబ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రం టీజర్ ఆవిష్కరణ

### హీరో అల్లరి నరేష్ రాక



**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్) :** అల్లరి నరేష్ హీరో గా నటించిన కొత్త చిత్రం ఉగ్రం టీజర్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి ఖమ్మంలోని సీక్వెల్‌లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథి గా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు. ఉగ్రం సినిమా టీం ను మంత్రి అభినందించారు. సినిమా సక్సెస్ కావాలని ఆకాంక్షించారు.

# సహనానికి ప్రతీక రంజాన్

- తెలంగాణలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం
- లౌకిక వాదంలో కేసీఆర్ దేశానికే ఆదర్శం
- ముస్లింలకు ఎంపీ నామ రంజాన్ శుభాకాంక్షలు



**ఖమ్మం, ఏప్రిల్ 21 (మనం బ్యూరో) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముస్లిం సోదరీ, సోదరీ మణులందరికీ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా అనుగ్రహం, ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఎల్లవేళలా ఉండాలని, వారు జీవితాలను సుఖ శాంతులతో ఆనందంగా, ఉల్లాసంగా గడపాలని నామ ఆకాంక్షించారు. కోరుకున్న వాటినన్నింటిని వారికి అల్లా ప్రసాదించి, అందరి జీవితాల్లో సుఖ, సంతోషాలు, వెలుగులు నింపాలన్నారు. పండుగలు 2లో...

# రేగళ్ల ప్రజల కష్టాలను తీర్చిన ఆ ఇద్దరు..

- పేద ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యం
- ప్రభుత్వ విప్ రేగా..
- అసైన్డ్ భూమి పట్టాలు పంపిణీ చేసిన. జిల్లా కలెక్టర్ అనుదీప్ కుమార్.
- 108 మందికి 400 ఎకరాల పట్టాల పంపిణీ.



**కరకగూడెం, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** రేగళ్ల ప్రజలు ఎన్నో ఏళ్లగా భూమిని నమ్ముకొని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న ఆదివాసీల కష్టాన్ని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ కుమార్ గుర్తించారు. అసైన్డ్ భూముల సర్వే చేయించి వారికి ప్రభుత్వం గుర్తింపు పొందిన పట్టాలు వచ్చే విధంగా చేశారు. గ్రామ సభలు నిర్వహించి పట్టాలు తయారీ చేసి శుక్రవారం రేగళ్ల గ్రామపంచాయతీలో తాసిల్దార్ ఉషా శారద డిటి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అసైన్డ్ పట్టాల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై 108 మంది లబ్ధిదారులకు 400 ఎకరాల భూమి పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం రాకముందు తెలంగాణ వ్యాప్తంగా కరువు కాటకాలు కరెంటు కోతలతో విసికి వేచారిన ప్రజలకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాయి. గిరిజనులకు ప్రభుత్వ పట్టాలు అందించడం వారు ఎన్నో ఎల్లగా భూమిని సాగు చేస్తున్న హక్కు పత్రాలు గత ప్రభుత్వాలు ఇవ్వలేదని. రేగళ్ల గ్రామ పంచాయతీలో 120 మంది దరఖాస్తు చేసుకోగా మొదటి విడతలో 108 మందికి పంపిణీ చేయడం తమకెంతో ఆనందంగా ఉందని ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనత అని ఆయన అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, 2లో...

# కాంగ్రెస్ కు కంచు కోట ఖమ్మం

## నిరుద్యోగ నిరసన దీక్షతో ప్రభుత్వానికి వణుకు పుట్టాలి
## సన్నాహక సమావేశంలో వేం నరేందర్ రెడ్డి

**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్) :** రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మానికి ఓ ప్రత్యేకత ఉందని కాంగ్రెస్ కు ఖమ్మం కంచుకోట అని మాజీ శాసనసభ్యులు వేం నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మహమ్మద్ జావేద్ లు ఏర్పాటు చేసిన స్వన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నో ఏండ్లుగా నిరుద్యోగ యువత స్టడి రూమ్ ల చుట్టూ తిరుగుతూ కుటుంబాలని వదిలి రేయింబవళ్ళు కష్ట పడి చదువుతుంటే ప్రభుత్వం వారి పట్ల కనికరం లేకుండా ఉద్యోగాలను అమ్మే ప్రయత్నం చేసిందని అన్నారు. నిందితులను పట్టుకోవడంలో కూడా ప్రభుత్వం అంతా సీరియస్ గా ప్రయత్నం చేయలేదని పేపర్ లు కొన్న వాళ్లే బయటకి వచ్చి మేమే పేపర్ లు కొన్నామని చెప్పారు తప్పా ప్రభుత్వ చేసిందేమీ లేదన్నారు. కేసీఆర్ మన నీళ్ళు మన నిధులు, మన నియామకాలు అంటూ మా నీళ్ళు, మా నిధులు, మా నియామకాలు అనే స్థాయికి చేరుకున్నారని అందులో భాగంగానే నేడు ఉద్యోగాలు అమ్ముకుంటూన్నారని అన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ఆధ్యర్యంలో నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని అన్నారు. ఈ నెల 24న ఖమ్మం పట్టణంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ నిరసన ర్యాలీ తో రాష్ట్ర ప్రభుత్వ వెన్నుల్లో వణుకు పుట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొనున్నట్టు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం



చేయాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ఇల్లందు క్రాస్ రోడ్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు సంబాని చంద్రశేఖర్,టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి, టిపిసిసి సెక్రటరీ మానవతా రాయ్,పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, మహ్మద్ జావేద్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా అనుబంద సంఘ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్,పల్లెబోయిన చంద్రం, మిక్కినేని నరేందర్, ముస్తఫా, యడవల్లి కృష్ణ, రామసహాయం మాధవి రెడ్డి, యర్రం బాలగంగాధర్ తిలక్,మద్ది శ్రీనివాస రెడ్డి, నున్నా నాగేశ్వరరావు,వెంకటరత్నం,రామూర్తి నాయక్, కట్ల రంగారావు,బెల్లంకొండ శరత్,బ్లాక్,మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కురుమ యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇవ్వాలి

**మేకల మల్లి బాబు యాదవ్ డిమాండ్**

**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్):** ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని, గొర్రెల పెంట వల్ల రోడ్లు పాడవుతాయని, గొర్రెలకు ప్రత్యామ్నాయంగా కార్పొరేషన్ పరిధిలోని కురుమ యాదవులకు పాడి గేదెలు మంజూరు చేస్తామని గతంలో హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం ఎక్కడా ప్రస్తావించకపోవడం దుర్మార్గమని, పట్టణ ప్రాంతాల్లోని కురుమ యాదవులకు తీరని అన్యాయం జరుగిందని, కార్పొరేషన్ పరిధిలోని వారికి వెంటనే పాడి గేదెలు మంజూరు చేయాలని డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శశుక్రవారం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయం ఖమ్మం లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాలలోని కురుమ యాదవులకు ప్రభుత్వం గతంలో పాడిగేదెలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కురుమ యాదవులు ముఖ్యమంత్రికి పాలాభిషేకం కూడా చేశామని, ముఖ్యంగా ప్రగల్బాలు పలికిన కొందరు నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంటున్నారని పశ్నించారు. ఖమ్మం నగరంలో దాదాపు 15 వేలకు పైగా కురుమ యాదవ కుటుంబాలు నివసిస్తున్నాయని, విలీన గ్రామాలైన అల్లిపురం కొత్తగూడెం, గొల్లగూడెం , బల్లేపల్లి, దానవాయిగూడెం రామన్నపేట కైకొండాయిగూడెం, ఖానాపురం, టేకులపల్లి ,తదితర గ్రామాల వారికి గొర్రెల పథకం మంజూరు కాక, పాడి గేదెలు మంజూరు గాక నిస్సహాయ స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే కురుమ యాదవులకు పాడి గేదెలు మంజూరు చేయాలని, గొర్రెల పంపిణీ పథకం లబ్ధిదారులకునాసిరకం గొర్రెలకు బదులుగా నగదు



బదిలీ చేయాలని, 18 సంవత్సరము నిండిన ప్రతి కురుమ యాదవులకి గొర్రెలు మంజూరు చేయాలని, కార్పొరేషన్ పరిధిలో వలస వచ్చి పనులు చేసుకుంటున్న నిరుపేద కురుమ యాదవులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధులాగ కురుమ యాదవులకు 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని వారికి మూడు లక్షల రూపాయల పథకం అమలు చేయాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయలు ఎక్స గ్రేషయా ఇవ్వాలని, ప్రతి గొర్రెకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు లిక్కి కృష్ణారావు, బండారు ప్రభాకర్, సత్తి వెంకన్న, యాదాల నాగేశ్వరరావు, కాసు మల్లేష్, బత్తుల నాగేశ్వరరావు, మేడుదుల మల్లేష్,కన్నబోయిన రవి,, దుద్దుకూరి చందర్రావు, నూకల వెంకన్న, శ్రీనివాసరావు మేకల మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు

# పులిపాటి ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పువ్వాడ..

**ఖమ్మం, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** తెరాస పార్టీ నాయకుడు, పులిపాటి విద్యా సంస్థల చైర్మన్ పులిపాటి ప్రసాద్ తండ్రి పులిపాటి నర్సింహరావు ఇటీవలే మృతి చెందారు. శుక్రవారం గొల్లగుడెం రోడ్ లోని వారి నివాసం కు వెళ్లి నర్సింహారావు చిత్రపటానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పులిపాటి ప్రసాద్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.




# ప్రజల కష్టాలను తీర్చిన...

(మొదటి పేజీ తరువాయి)

కల్వర్టు, చెక్ డ్యాములు, సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డబల్ బెడ్ రూములు, అనేక సంక్షేమ పథకాలు నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వేసవికాలం వచ్చింది అంటే బిందెలు పట్టుకొని ఆడపడుచులు రోడ్లమీద ధర్నా చేసేవారు కానీ తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికి గోదావరి నీళ్లు నల్లాల ద్వారా అందించి నిటి కష్టం లేకుండా చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా పులుసు బొంత ,వట్టి వాగు ప్రాజెక్టులతో సస్యశ్యామలం అవుతుందని నియోజకవర్గం ప్రజలు రెండు పంటలు పండించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. గ్రామాలలో సమస్యలు ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలను గుర్తించి అధికారులకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ. ట్రైనీ కలెక్టర్గా ఉన్నప్పుడు కరకగూడెం ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించినప్పుడు రేగళ్ల గ్రామపంచాయతీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. చాలామంది ప్రజలు సర్పంచ్ తమ వద్దకు వచ్చి ఏళ్ల నుండి ప్రభుత్వ భూమి సాగు చేసుకుంటున్నాం మాకు పట్టాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ రేగా కృషితో అసైన్డ్ సర్వే జరిపి అర్హులకు పట్టాలు పంపిణీ చేయడం మొదటి విడతలో 108 మందికి 4 వందల ఎకరాల అసైన్డ్ భూమి పట్టాలు పంపిణీ చేయడం ప్రజల కష్టాలు తీర్చడం ద్వారా తమకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ప్రతి ఏటా అసైన్డ్ భూమి లబ్ధిదారులకు 40 లక్షల రైతుబంధు అందుతుందని దాని ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ శ్రీనివాస్, ఎంపిపి రేగా కాళికా సర్పంచ్ కుంజ .వసంతరావు, ఆర్ ఐ హుస్సేన్ ,రాజు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పాయం నరసింహారావు, అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సహనానికి ప్రతీక రంజాన్

(మొదటి పేజీ తరువాయి)

మన జీవన ప్రవంతిలో ఒక భాగమై, జాతీయతకు, సంస్క ృతి వికాసానికి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఏ పండుగ అయినా మానవాళికి హితాన్నే భోదిస్తుందన్నారు. ప్రతి పండుగ వెనుకా ఒక పరమార్ధం దాగి ఉంటుందని, మనిషికి క్రమశిక్షణ నేర్పి, ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధించేవే పండుగలన్నారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ మంచి హితాన్ని మానవాళికి అందిస్తుందన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం అన్నారు. సహనానికి ప్రతీక రంజాన్ మాసం అని నామ అన్నారు. కరుణ, దాతృత్వం, క్రమశిక్షణ, నిజాయతీ, నిస్వార్ధత, సహనం వంటి వాటి గురించి ఇస్లాంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. లౌకికవాదాన్ని కాపాడడంలో సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రం నేడు మత సామరస్యానికి, గంగా జమున తహజీబ్ కు వేదికగా నిలిచిందన్నారు. సర్వ మతాల సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందర్నీ సమానంగా గౌరవించి, ఆదరిస్తుందన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తుందన్నారు.

పేద ముస్లిం మహిళలు స్వశక్తితో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు పండుగ కానుకగా మైనార్టీ కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్లు అందజేస్తుందన్నారు. సాధిముబారక్ పథకం ఒక చరిత్ర అన్నారు. మైనార్టీల కోసం ప్రత్యేకించి, గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. విదేశీ విద్యలో భాగంగా రూ.20 లక్షల గ్రాంట్ ను అందిస్తుందన్నారు. అంతేకాకుండా మసీదుల్లో తోఫా గిఫ్ట్ ప్యాకెట్లను అందించడం జరిగిందన్నారు. రంజాన్ పండుగ మానవులకు మార్గదర్శకం చేయడంతో పాటు సత్యాన్ని బోధి స్తుందన్నారు .పవిత్ర ఖురాన్ నిర్దేశించిన జీవన విధానాన్ని గడపడం ప్రధాన విధి అన్నారు. రంజాన్ పండుగ ముస్లింలలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగిస్తుందన్నారు. ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగకుండా కఠోర ఉపవాస దీక్షలు ఆచరించడం ఎంతో అభినందనీయమన్నారు. రంజాన్ మాసంలో నమాజ్కు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. మసీదు వెళ్లలేని వారు సైతం ఉన్న స్థలాన్నే శుభ్రం చేసుకుని, ప్రార్ధన చేసి, భగవంతుడి కృపకు పాత్రులవుతారని అన్నారు. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంథం ఎన్నో నైతిక విలువలను మానవాళికి నేర్పుతుందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# రైతులకు ఇబ్బందులు..

(మొదటి పేజీ తరువాయి)

అన్ని చర్యలు చేపట్టారని వివరించారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులు పండించిన చివరి గింజను ప్రభుత్వమే కొని వారి ఖాతాల్లో నగదును జమ చేసిన విషయం మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సోములు, వ్యవసాయ శాఖ ఏడి సునీత, తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీలత, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ శరణం న్యాయ వ్యవస్థ

**– అమర్త్యసేన్‌పై చర్యలు చట్ట వ్యతిరేకం**
**– గెలుపు ఓటములు మా చేతిలోనే**
**– పోడు భూములకు హక్కు పత్రాలివ్వాలి**
**– విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



**ఖమ్మం, ఏప్రిల్ 21 (మనం బ్యూరో)** : బీజేపీ శరణం దేశంలోని న్యాయ వ్యవస్థ బంధీ అయిందని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఊచకోతకు పాల్పడిన వారు సైతం నిర్ధోషులుగా బయటకు వస్తున్నారని న్యాయ స్థానాల తీర్పు అనేకప్రశ్నలకు తావిస్తుందని ఆయనతెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ గుజరాత్‌లో 98 మందిని ఊచకూత కోసిన నిర్ధుషులుగా విడుదల చేశారని ఇప్పుడు 11 మంది సజీవ దహనానికి సంబంధించి గుజరాత్‌కోర్టు విడుదల చేసిన సందర్భంలో వీరిని ఎవరు చంపారన్న న్యాయవాధి ప్రశ్నకు సమాధానం చెప్పలేనిస్థితి నెలకొన్నదన్నారు. కేంద్రెమ్‌శాఖ మంత్రి పలు నేరాలలో సంబంధమున్న అమిత్‌షా న్యాయస్థానానికి వచ్చి సాక్షిగా చెప్పడాన్ని కూనంనేని తప్పుపట్టారు. గుజరాత్‌మోడల్ పాలన అంటే ఏమిటో అనుకున్నామని కాని రాజ్యాంగ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకోవడం అని ఇప్పు రుజువైందన్నారు. బిల్‌కిస్ భాను కేసులో ఏడుగురిని నిర్ధోషులుగా ప్రకటించారని ఇంతకంటే బీజేపీ న్యాయ వ్యవస్థను ప్రభావితంచేస్తుందనడానికి మరో ఉదహారణ లేదన్నారు. న్యాయ వ్యవస్థకు రాజకీయ జాడ్యం అత్యంత ప్రమాదకరమని సాంబశివరావు తెలిపారు. బీజేపీ పక్కన నిలిస్తే తప్పుచేసినా పర్వాలేదన్నట్లు వ్యవహరిస్తున్నారని, రాజసింగ్ శ్రీరామునితోపాటు గాడ్సే బొమ్మను పక్కనపట్టి ఊరేగింపు చేసినా చర్యలు తీసుకోకపోవడం బీజేపీ తీరును తెలియజేస్తున్న దన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను ప్రభావితం చేస్తున్న బీజేపీని ఓడించక పోతే దేశ భవిష్యత్ ప్రమాదంలో పడుతుందన్నారు. అనేక త్యాగాలతో నిర్మితమైన విశాఖ ఉక్కును కారు చౌకగా మోడీకి కట్టబెట్టాల నిబంధనలు రూపొందించారని ఆయన ఆరోపించారు. లక్షలకోట్ల విలువ చేసే ఉక్కు కర్మాగారాన్ని కారుచౌకగా కట్టబెడుతున్నారని అంబానీ ఆదానిల అనుకూల నిబంధనలు రూపొందిస్తున్నారని బీజేపీ హయాంలో రాజకీయ అవినీతి పెరిగి పోతుందన్నారు. బీజేని ప్రశ్నించే వారిని, బీజేపీ వ్యతిరేక బావ జాలం ఉన్నవారిని వేధింపులకు ఉరిచేస్తున్నారని సాక్షాత్తు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్లోబుల్ అవార్డు గ్రహిత అమర్తసేన్‌కు హక్కు పత్రాలందించిన ఆయనను ఖాళీ చేయాలంటూ హుకం జారీ చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగిఉందన్నారు. బీజేపీ ప్రశ్నిస్తే వేధింపులు తప్పడం లేదని సాంబశివరావు తెలిపారు. రాజకీయాలలో ధన ప్రభావం పెరిగిపోయిందని అడ్డదిడ్డంగా సంపాధించిన కొంతమంది డబ్బులతో రాజకీయాలను శాసించాలనిప్రయత్నం చేస్తున్నారని సాంబశివరావు తెలిపారు. రూపాయి ఖర్చులేకుండా మీరు ఎక్కడైనా గెలువగలరా అని ప్రశ్నించారు. అసెంబ్లీగేటు తాకనివ్వకపోవడం ఎవరి చేతిలో లేదని ప్రజా విశ్వాసం ఉంటే అది నెరవేరుతుందని కమ్యూనిస్టులుగా ఖమ్మం జిల్లా నుంచి ఈ దఫా అసెంబ్లీలో అడుగుపెడతామని కూనంనేని స్పష్టం చేశారు. ధనలం కంటే జనబలం ప్రధానమని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల పక్షాన నిలబడి కొట్లాడ గలిగేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టులు ఐక్యమై గెలుపు ఓటములను శాసించబోతున్నారని గతంలో అదే జరిగిందని సాంబశివరావు తెలిపారు.

**ముఖ్యమంత్రికి వామపక్షాల లేఖ :**

రాష్ట్రంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి వామపక్షాలు త్వరలో ముఖ్యమంత్రికి లేఖ వ్రాయనున్నాయని సాంబశివరావు తెలిపారు. అర్హులైన గిరిజన, గిరజేతరులకు పోడు పట్టాలు, పంచాయతీ కార్యదర్శుల రెగ్యులైజేషన్ సహా పలు సమస్యలపై లేఖ వ్రాస్తామని సకాలంలో పరిష్కరించక పోతే సమస్యల పరిష్కారానికి ఆందోళన చేపడుతామని సాంబశివరావు తెలిపారు. మీడియా సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితిసభ్యులు యాత్రబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు,జిల్లా కార్యవర్గసభ్యులు రావి శివరామకృష్ణ పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**




**తల్లాడ/కల్లూరు, ఏప్రిల్ 21 (మనం న్యూస్)** : మన ఊరు–మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తల్లాడ మండలం నూతనకల్, తల్లాడ, కల్లూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో మన ఊరు– మన బడి క్రింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల పునః ప్రారంభం నాటికి పనులన్నీ పూర్తవ్వాలని, ఈ దిశగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతనకల్ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 29.65 లక్షల అంచనాలతో పనులు చేపట్టినట్లు, ఇందులో రూ. 22 లక్షలు మన ఊరు–మన బడి, రూ. 7.65 లక్షలు ఉపాధిహామీ నిధుల క్రింద చేపట్టినట్లు ఆయన తెలిపారు. స్లాబ్ మరమ్మత్తులు, పూర్తయినట్లు, కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. తల్లాడ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులు రూ. 46 లక్షల అంచనాలతో చేపట్టినట్లు ఆయన తెలిపారు. డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాకులు, మేజర్, మైనర్ మరమ్మత్తులు, విద్యుద్దీకరణ, త్రాగునీటి వసతి పనులు చేపట్టినట్లు ఆయన అన్నారు. కల్లూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులు రూ. 62 లక్షలతో చేపట్టినట్లు ఆయన తెలిపారు. డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాకుల నిర్మాణం చేపట్టినట్లు ఆయన అన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. మేజర్, మైనర్ మరమ్మత్తులు, విద్యుద్దీకరణ పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. పాఠశాలలకు మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ ఫ్లాట్ ప్యానళ్లు తరగతి గదుల్లో బిగించి, పరీక్షించాలన్నారు. బోర్డు, డిజిటల్ అన్ని అవసరాలకు ఇట్టి



ప్యానళ్లు ఉపయుక్తంగా వుంటాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, పీఆర్ ఇఇ చంద్రమౌళి, టీఎస్ఇడబ్ల్యూఐసి డిఇ వైకుంఠాచారి, ఎంపిడిఓ రవీంద్రా రెడ్డి, తహసీల్దార్లు శ్రీలత, బాబ్జి ప్రసాద్, ఎంఇఓ ప్రసాద్, కల్లూరు సర్పంచ్ ఎల్. రఘు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.




# ధాన్యం కొనుగోలుకు అవసరమైన మిల్లులు కేటాయింపు చేయాలి

**– మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి**
**– తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం, ఏప్రిల్ 21 (మనం న్యూస్)** : రబీ సీజన్లో పండిన ధాన్యం కొనుగోలుకు అవసరమైన మిల్లులు కేటాయింపు చేయాలని, మొక్కజొన్నలు మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ మిల్లులు కేటాయింపు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసినా ఉపయోగం లేదన్నారు. రబీ సీజన్లో పండిన ధాన్యం కొనుగోలుకు మిల్లుల యాజమాన్యంతో ప్రభుత్వం ముందస్తుగా చర్చలు జరిపి, ఎక్కడికక్కడ ఆయా ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం తరలించాలన్నారు. అలా కాకుండా శాసనసభ్యులు, జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయడం, తర్వాత పది రోజులు అయినా ధాన్యం కాటాలు వేయకపోవడం జరుగుతుందని అన్నారు, మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయి ఉన్న నేపథ్యంలో మద్దతు ధర కూడా రాకుండా రోజు రోజుకూ మొక్కజొన్న ధర క్వింటాల్కు 700 రూపాయలకు పైగా తగ్గిందన్నారు. ప్రభుత్వం వెంటనే మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పెండిరగ్లో ఉన్న రైతుబంధు నిధులు విడుదల చేయాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, రాయల వెంకటేశ్వరరావు, ఎస్ కె మీరా సాహెబ్, బిక్కసాని గంగాధర్, గుడవర్తి నాగేశ్వరరావు, బింగి రమేష్, కూసుపూడి మధు, అర్వపల్లి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం



**దమ్మపేట, ఏప్రిల్ 21 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఆకినేపల్లి పంచాయతీ రంగు వారిగూడెం గ్రామంలో గత మూడు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో బోట్ల చెన్నారావు బాల శ్రీనివాసరావు రెండు ఇండ్లు గ్యాస్ సిలిండర్ ప్రమాదంలో పూర్తిగా కాలిపోయి కట్టు బట్టలతో నిరాశ్రయులుగా మిగిలారు ఈ విషయం తెలుసుకున్న గ్రేటర్ వాసవి క్లబ్, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మానవత్వంతో తక్షణమే స్పందించి నిత్యవసర సామాన్లు వంట సామాగ్రి దుప్పట్లు చీరలు తదితర సామాన్లు సుమారు పదివేల రూపాయల సామాన్లను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వాసవి క్లబ్ సెక్రటరీ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు పూర్తిగా ఇల్లు కాలిపోయి నిరాశ్రయులుగా మిగిలిన కుటుంబాలు చాలా బాధలో ఉన్నారని ఇలాంటి పరిస్థితి ఈ కుటుంబానికి రాకూడదని వారికి తక్షణమే సహాయం అందించాలని ఉద్దేశంతో సహాయం అందచేశామని తెలిపారు. దమ్ము పేట వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పసుమర్తి సత్యానారాయణ పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు రంగు వారిగూడెం గ్రామ పెద్దలు ఆళ్ల జంగం ఎం కిషోర్ కుమార్ మచ్చల నాగేశ్వరరావు పామర్తి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లినగరంలో కంటి వెలుగు ప్రారంభం



**మధిర, ఏప్రిల్ 21 (మనం న్యూస్)** : పిహెచ్సి దెందుకూరు పరిధిలోని అల్లి నగరం గ్రామ పంచాయతి కార్యలయంలో సర్పంచ్ గోసు చిన్న యాలాద్రి చేతుల మీదుగా ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి ,పిహెచ్సి వైద్యులు డా. పృథ్వి ,కంటి వెలుగు డా. హేమ లత ఆధ్వర్యంలో తెలంగాణ కంటి వెలుగు ప్రోగ్రాం ప్రారంభించినారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలి అని సర్పంచ్, అధికారులు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో పిహెచ్సి తరుపున హెచ్ హెచ్ఈఓ గోవింద్, ఎఎన్ఎమ్ లు లీలా సునీలా రాణి ,జిపి సెక్రటరీ స్వాతి, హెచ్ఎ నాగేశ్వరావు, ఆశ కార్యకర్తలు , ఐకేపీ, అంగన్వాడీ ,జిపి సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు భూములు పంచాలి

## – సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి హనుమంతరావు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** దేశానికి తిండి పెట్టే రైతులను ఆదుకోవాలని. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచాలని, నిరుపేదలకు భూమిని పంచాలని, ఎస్సీ ఎస్టీ రైతులకు ఉచితంగా పురుగుమందులు విత్తనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతన్న అందజేయాలని, దున్నేవాడికే భూమి ఇవ్వాలని దేశంలోని రైతు కూలీలు దశాబ్దాల తరబడి పోరాడుతూనే ఉన్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 25, 26, 27 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో జరిగే అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రెండో రాష్ట్ర మహాసభల విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు బచ్చోడు గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సభలో హనుమంతరావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతు కూలీలను సమీకరించి కర్తవ్యాలకు ఈ మహాసభలు పదును పెట్టుకోబోతున్నామని భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగుతున్న సమరశీల రైతాంగ పోరాటాలకు మరింత ఊపును ఉత్సాహాన్ని ఇచ్చే విధంగా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల నాయకులు శ్రీనివాసరావు. గొర్రెపాటి రామచంద్రు. గొర్రెపాటి లచ్చయ్య. భయ్యా సతీష్. చింతల వీరయ్య. చింతల వెంకన్న. రామనబోయిన ముత్తయ్య. గొర్రెపాటి రామచంద్రు. గురవయ్య. తిమ్మిడి సైదమ్మ. గొర్రెపాటి సరోజన. పులి పలుకుల వెంకటమ్మ. దీకొండ రాములమ్మ. ఉమా. వెంకటమ్మ. వెంకటేశ్వర్లు. వెంకన్న. సత్యమ్మ. రజిత. సోమయ్య. నాగమ్మ. సోమక్క. నాగలక్ష్మి. దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమియాతో బాధపడుతున్న సామాజిక కార్యకర్తకు ఎన్జీఓల సహకారం

**భద్రాచలం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** భద్రాచలం పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గుమ్మడి రాజు గత కొంత కాలంగా రక్తహీనతతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నాడు. కుంటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా మారింది. గతంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేసి ఎంతో మందికి సాయం చేసిన వ్యక్తి అతను. ఎంతో మందికి రక్తదానం కూడా చేశాడు. అలాంటి వ్యక్తి ఇప్పుడు కోలుకోలేని అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రేరణ ఫౌండేషన్ ఫౌండర్ శరత్ సుదర్శి రాజు కుటుంబానికి సాయం చేయాలని భావించారు. అమెరికాకు చెందిన సహృదయా ఫౌండేషన్ (యూఎస్ఏ) బిందు తాడివాక సౌజన్యంతో రాజు కుటుంబానికి 50 కేజీల బియ్యంతో పాటు గోధుమ పిండి, కందిపప్పు,నూనె వంటి నిత్యావసర సరుకులను అందజేశారు.




# సిరిపురం గ్రామంలో సి.సి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

**మధిర, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభ పక్ష నేత మల్లు భట్టివిక్రమార్క కృషితో సిరిపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు నాలుగు లక్షల రూపాయలతో మంజూరు అయిన సీసీ రోడ్ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. సిరిపురం గ్రామంలో ఏసుబాబు చర్చ్ నుండి వేమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఇంటి వరకు మంజూరు అయిన సీసీ రోడ్ కు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిశోర్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ మదార్ సాహెబ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, సిరిపురం గ్రామ పెద్దలు ఖమ్మంపాడు సునందన్ రావు, వేమిరెడ్డి సత్యానారాయణ, పాస్టర్ ఏసుబాబు, సాంబశివారెడ్డి, ఎలగందుల పాపారావు, లక్ష్మీనారాయణ, వడ్లకుంట హుస్సేన్, అక్బర్, మొదలగు వారు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై స్పందించని ప్రతిపక్షాలు

## – మాజీ ఎమ్మెల్సీ బాలసాని



**భద్రాచలం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** భద్రాచలం పట్టణంలో నెలకొన్న అనేక సమస్యలపై ప్రతిపక్షాలు స్పందించకపోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్సీ బి ఆర్ ఎస్ భద్రాచలం నియోజవర్గ ఇంచార్జ్ లక్ష్మీనారాయణ విమర్శించారు. శుక్రవారం కేకే ఫంక్షన్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని గతంలో తను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కొన్ని పనులు చేపట్టడం జరిగిందని, మరి కొన్ని పనులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని అన్నారు. భద్రాచలంలో ముఖ్యంగా ముంపుకు గురవుతున్న అశోక్ నగర్ కొత్త కాలనీ సుభాష్ నగర్ కాలనీ వాసులకు డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని అనుకున్నప్పటికీ కొన్ని అనివార్య కారణాలవల్ల నిలిచిపోయిందని తెలిపారు. భద్రాచలం పట్టణంలో డంపింగ్ యార్డ్ సమస్య ఉంది దానికోసం గతంలో నిధులు కూడా మంజూరు చేసినప్పటికీ స్థానిక రాజకీయ పార్టీలు సహకారం లేకపోవడం వలన అది పెండింగ్లో ఉందని అన్నారు. ఇలా అనేక సమస్యలు ఉన్న స్థానిక రాజకీయ పార్టీలు స్పందించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. త్వరలో భద్రాచలం నియోజకవర్గం ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు బాలసాని లక్ష్మీనారాయణ తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం బాధ్యులుగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. పార్టీలో ఉండి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే చర్యలు ఉంటాయని తెలిపారు. భద్రాచలంలో త్వరలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు. ఇప్పటినుంచి పార్టీలో ఉన్న అంతర్గత సమస్యలు ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షుడు అరికెళ్ల తిరుపతిరావు, కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి, నాయకులు బుచ్చయ్య, మాజీ మండల అధ్యక్షుడు యశోద నగేష్, సీనియర్ నాయకులు తిప్పన సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రమాదం గుర్తించారు.. పునరావాసం కల్పించండి

## – కరకట్ట నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

## – పోలవరం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని సీపీఎం డిమాండ్

**భద్రాచలం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** పోలవరం బ్యాక్ వాటర్ వలన భద్రాచలం, బూర్గంపాడు మండలాలలోని గ్రామాలు ముంపుకి గురి అవుతాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు సిడబ్ల్యుసి కూడా గుర్తించిందని సిపిఎం పార్టీ స్వాగతిస్తూాదని భద్రాచలం నియోజిక వర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. పోలవరం బ్యాక్ వాటర్ వలన భద్రాచలం, బూర్గంపాడు గ్రామాలతో పాటు భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం, పినపాక నియోజకవర్గం లోని అశ్వాపురం, బూర్గంపాడు మండలాలలో ప్రధాన గ్రామాలతో పాటు కుటుంబాలు, వ్యవసాయ సాగు భూములు కూడా మునిగిపోతాయని అటువంటి భూములను అన్నింటిని ఇప్పటికే అధికారులు వివిధ సందర్భాలలో సర్వేలు చేసి ఉన్నారని అట్టి భూములకు నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం కోరుతుందన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ వలన ముంపుకు గురౌతున్నందున నిర్వాసిత కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని సిపిఎం కోరుతుంది. అలాగే తక్షణమే పునరావాసం గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. జూన్ నెల ప్రారంభంతో మళ్లీ వర్షాలు, వరదలు వచ్చే ప్రమాదం ఉన్నందున భద్రాచలం, బూర్గంపాడుకు ఇరువైపులా కరకట్టను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నదని, ఎటపాక నుండి నెల్లిపాక వరకు కరకట్ట నిర్మాణం పెంచాలని కోరారు. ముఖ్యంగా ఎటపాక నుండి భద్రాచలంలోని సుబాష్ నగర్ కాలనీ వరకు కరకట్టను బలిష్టం చేయాలని కోరారు. ఇప్పటికే కరకట్టపైన చెట్లు మొలిచి వృక్షాలుగా తయారైనందున కరకట్ట నెర్రేలు బారుతున్నాయని అటువంటి చెట్లను తొలగించి కరకట్టను మరింత పటిష్టం చేయాలని కోరారు. దీనితోపాటు వరదలు వచ్చినప్పుడే అధికారులు హడావిడి చేయకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కరకట్ట గుడి ఏరియా, అశోక నగర్ కొత్త కాలనీ, అయ్యప్ప కాలనీ, సుభాష్ నగర్ కాలనీ వద్ద ఉన్న కరకట్ట స్లూయిస్ లకు మోటార్లను మరింత సమర్ధవంతమైన వాటిని ఉపయోగించి వరద పట్టణంలోకి రాకుండా చర్యలు తీసుకునే దానికోసం ఇప్పటినుండే అధికారులు ప్రభుత్వం సమాయత్తం కావాలని కోరారు.భద్రాచలం పట్టణంలో నివాసం ఉంటున్న ముంపు కాలనీలో అన్నింటిలో పునరావాస కేంద్రాలకు గ్రామ సభలు పెట్టి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గురించి వివరించి ప్రజలకు న్యాయం చేయాలని సిపిఎం కోరుకున్నదని మచ్చా వెంకటేశ్వర్లు కోరారు.



# రెజొనెన్స్‌లో ఘనంగా 'రెజొ కే.జి.వర్సిటి గ్రాడ్యుయేషన్' వేడుకలు




**ఖమ్మం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్‌డే వేడుకలకు ముఖ్య అతిథి ఖానాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీహరి, రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు , కొండా కృష్ణవేణిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి గ్రాడ్యూషన్‌డే ను ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సంధర్భంగా రెజొనెన్స్ చిన్నారులు స్నాతకోత్సవ గౌను తొడుక్కుని, తలపై టోపీలు పెట్టుకుని స్నాతకోత్సవ మందిరంలో వారు హుషారుగా పట్టాలు అందుకున్నారు. కిండర్ గ్రాడ్యుయేట్స్ వారి ఆట, పాటలతో ప్రాంగణం అంతా పండుగను తలపించేలా చేసి అందరిని ఆనందపరిచారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఖానాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీహరి మాట్లాడుతూ రెజొ కిండర్ గార్డెన్ వర్సిటి గ్రాడ్యుయేషన్ మెత్సవానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, పిల్లలకు అభినందనలు తెలియజేస్తూ స్నాతకోత్సవంలో పట్టాలు తీసుకోవడం విద్యార్థులకు, తల్లిదండ్రులకు తీపి గుర్తుగా ఉంటుందంటూ ఇది వారిలో ప్రేరణను స్ఫూర్తిని కలిగిస్తుందని తెలిపారు. డైరెక్టర్ కె.శ్రీధర్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులే పిల్లలకు మొదటి ఉపాధ్యాయులు అని, వారు తమ పిల్లల కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కెటాయించాలని, పిల్లలు అడిగే వివిధ ప్రశ్నలకు మనం ఎంతో ఓపికగా సమాధానం చెప్పాలని కోరారు. దీని వల్ల చిన్నారులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఇటువంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం వలన చిన్నారులకు స్కూల్‌పై, చదువుపై ఆసక్తి కలిగి ఉత్సాహంగా, ఆనందంగా స్కూలుకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు , ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.



# నియోజకవర్గాల్లో మంజూరైన మినీ స్టేడియం నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

## – రూ. 3.40 కోట్ల వ్యయంతో కల్లూరులో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియంల నిర్మాణం

## – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్





**కల్లూరు/వైరా, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** నియోజకవర్గాల్లో మంజూరయిన మినీ స్టేడియం నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి, క్రీడాకారులకు అందుబాటులో తేవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు, వైరా నియోజకవర్గం వైరా లో మినీ స్టేడియం నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రూ. 3.40 కోట్ల వ్యయంతో సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరులో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇండోర్ లో బ్యాడ్మింటిన్, కబాడ్డి, జిమ్, టేబుల్ టెన్నిస్ టెన్నిస్ క్రీడలు, అవుట్ డోర్ లో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్, బాస్కెట్ బాల్ సింథిటిక్ కోర్ట్, వాలీబాల్, క్రికెట్, ఫుట్ బాల్, ఖోఖో, ఓపెన్ జిమ్ లు ఏర్పాటుచేయనున్నట్లు ఆయన అన్నారు. ఇండోర్ స్టేడియంలో పనులు పూర్తయినట్లు, ఆఫీస్ రూమ్, లాకర్ రూమ్, టాయిలెట్స్ నిర్మాణాలు పూర్తయినట్లు ఆయన తెలిపారు. అవుట్ డోర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు వేగంగా పూర్తిచేస్తున్న కాంట్రాక్టర్ నాగేశ్వరరావు ను కలెక్టర్ అభినందించారు. వైరా మినీ స్టేడియం అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వైరాలో అవుట్ డోర్ లో చేపట్టిన బ్యాడ్మింటిన్ కోర్ట్ పనులను ఆయన పరిశీలించారు. ఇండోర్ షటిల్ కోర్ట్ మిగులు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. స్టేడియంలో విద్యార్థులను రప్పించి, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలన్నారు. కోచ్ లను అందుబాటులో ఉంచి, మంచి శిక్షణ ఇవ్వాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, పీఆర్ ఇఇ లు కెవికె. శ్రీనివాస్, చంద్రమౌళి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పరంధామ రెడ్డి, తహశీల్దార్లు అరుణ, బాబ్జి ప్రసాద్, వైరా మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ లు శ్రీదేవి, రవికుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం



**దమ్మపేట, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** మండలంలోని రంగువారిగూడెం గ్రామం లో ఇటీవల ఇళ్లు కాలిపోయిన సంఘటన స్థలం ను పరిశీలించి, నిరాశ్రయులు అయ్యినా భాదిత కుటుంబాలను వైయస్ఆర్ తెలంగాణ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం పరామర్శించారు. మానవతా ధృక్పదం తో చలించి తక్షణమే రెండు కుటుంబాలకు వారి వంతు గా ఆర్థిక సహాయంగా 5000/-రూ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ రెండు కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తదనంతరం ఆ రెండు కుటుంబాలను పరమర్శించి,,వారికి మనోధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్ తెలంగాణ పార్టీ అశ్వారావుపేట మండల కన్వీనర్ కొనకళ్ల. శ్రీనివాసరావు. వై.యస్.ఆర్ తెలంగాణ పార్టీ అశ్వారావుపేట మండల ఎస్.టి సెల్ నాయకులు పొట్టా భీమరాజు. వై.ఎస్.ఆర్ తెలంగాణ పార్టీ అశ్వరావుపేట మండల యూత్ నాయకులు ఎలికీ.వెంకటేశ్వరావు. పాల్గొన్నారు.

**విఓఏల సమ్మెకు సంఘీభావం**

దమ్మపేట మండలం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తెలంగాణ ఐ.కె.పి ,వి.ఓ.ఎ ఉద్యోగ సంఘం వారి నిరవధిక సమ్మె కు కార్మికులకు పూలమాల వేసి మద్దతు తెలపడం జరిగింది ఈ సందర్భంగా సోయం.వీరభద్రం మాట్లాడుతూ దీర్ఘకాలం గా పెండింగ్లో ఉన్నటువంటి 9 న్యాయబద్ధమైన డిమాండ్లు పని కి గౌరవ వేతనము, ఆరోగ్య భీమా,ఆరోగ్య కార్డులు,సెర్ప్ ఉద్యోగులుగా తక్షణమే గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి అని డిమాండ్ చేసారు. సమస్యను వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల గారి ద్రుష్టి తీసుకొని వెలతాను అని హామీ యిచ్చారు. ఈ కార్యక్రమం లో అశ్వారావుపేట మండల కన్వీనర్ కొనకళ్ల శ్రీనివాసరావు, పొట్టా భీముడు,తనికెళ్ళ యేసుపాదం, ఎలికీ.వెంకటేష్, కుక్కల. సత్యవాణి, లక్ష్మిరాజ్యం, కమల, హైమావతి, నాగమణి,. దనలక్ష్మి, శ్రీలత, మహిళ ఐ.కె.పి తదితరులు పాల్గొన్నారు

# మినీ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా



**కరకగూడెం, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామంలో సుమారు 2 కోట్ల 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టిన మినీ స్టేడియాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రేగా కాంతారావు, సందర్శించడం జరిగింది అక్కడ జరుగుతున్న పనులు వివరాలను పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ స్టేడియం పనులు ఎవరైతే గతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆదివాసి యువత క్రీడల్లో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించాలని ఉద్దేశంతో మినీ స్టేడియాన్ని పనులు చేపట్టామని ఆయన అన్నారు. గ్రామాలలో యువకులు క్రీడల పట్ల అంకితభావంతో ప్రేమతో ముందుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీ ఆర్ఎస్ నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ సబ్ సెంటర్ భవనాల నిర్మాణాల్లో వేగం పెంచాలి : కలెక్టర్



**కల్లూరు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** హెల్త్ సబ్ సెంటర్ భవనాల నిర్మాణాల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కల్లూరు లోని కప్పలబంధం, పుల్లయ్య బంజర రోడ్ లలో నిర్మాణంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. ఒక్కో భవనం రూ. 20 లక్షల వ్యయ అంచనాలతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. అయిన పనుల వరకు ఎప్పటికప్పుడు ఎంబి రికార్డ్ చేసి మంజూరుకు పంపాలని, నిధులు వెంటనే మంజూరు అవుతాయని కలెక్టర్ తెలిపారు. రెండు నెలల్లో నిర్మాణాలు పూర్తయి, అందుబాటులో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, పీఆర్ ఇఇ చంద్రమౌళి, ఎంపీడీఓ రవికుమార్, తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# పంచాయతీ అధికారులు అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారు

## – జనవాసాల మధ్య చెత్త వేయటంపై ఎంఎల్ఏ ఆగ్రహం



**భద్రాచలం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ప్రజల ఆరోగ్యం అంటే అంత అలుసా నివాసల మధ్య డంపింగ్ యార్డ్ వల్ల కాలుష్యం,దుర్వాసనతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతుంటే గ్రామపంచాయతీ ఈవో స్పందించబోవటంతో ఎమ్మెల్యే వీరయ్య గ్రామపంచాయతీ ఈవో వెంకటేశ్వర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు రామాలయ పరిసర కరకట్ట ప్రాంతాల్లో చెత్తని వేసి కాల్చడం వల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నామని అక్కడి ప్రాంత ప్రజలు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య దృష్టికి తీసుకురాగా ప్రాంతానికి వెళ్లి పర్యవేక్షించి పంచాయతీ అధికారుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేసారు.భద్రాచల పుణ్యక్షేత్రం ఐన రామాలయ కరకట్ట పరిసర ప్రాంతాలలో పంచాయతీ అధికారులు చెత్తను వేసి,దానిని కాల్చడం వల్ల భద్రాచల పట్టణం మొత్తం కాలుష్యానికి గురై ముదిరాజ్ బజార్, చట్టాదిగువ, శిల్పినగర్ ఏరియా ప్రాంతం వారు ఈ చెత్త నుండి వచ్చే కాలుక్ష కాలుష్యానికి ప్రతిరోజు చాలా ఇబ్బందికర వాతావరణం నెలకొనడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలు ఇతర శ్వాసకోశ సమస్యలు ముసలివారు చిన్నపిల్లలు ఊపిరి తీసుకునే వీరు లేక చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని అన్నారు.అసలు అధికారులకు అవగాహన లేకుండా ప్రజానీవాసన మధ్య చెత్తను వేసి కాలుస్తున్న వ్యాపారంపై శాసనసభ్యులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు.భద్రాచలం పట్టణానికి ఈ డంపింగ్ యార్డ్ సమస్య లేకుండా శాస్త్ర శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టే విధంగా జిల్లా మంత్రి ,జిల్లా కలెక్టర్ కలిసి త్వరగా ఏర్పాట్లు చేసే విధంగా చూస్తానని తెలిపారు.అప్పటివరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చెత్తను వేరే చోట వేసి వెయ్యాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు.

# విద్యార్థులు చదువులో రాణించాలి..

## – పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోలార్ లైట్ల పంపిణీ

## – డీఎస్పీ ఎస్. వి రమణమూర్తి, సిఐ ఇంద్రసేనారెడ్డి



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐలు రతీష్, అరుణ్ అధ్యక్షతన ఇల్లందు డీఎస్పీ ఎస్.వీ రమణమూర్తి, టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోలార్ లైట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ, సీఐ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తెచ్చుకునే విధంగా బాగా చదివి నత శిఖరాలకు ఎదగాలి అన్నారు.పెద్దల పట్ల గౌరవభావంతో మెలగాలని సూచించారు. అనంతరం స్థానిక ఎస్సై రతీష్, అరుణ్ లు లైట్ల వినియోగం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు సోలార్ లైట్లు పంపిణీ చేసిన పోలీస్ శాఖ వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య రమేష్ పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తుడు గౌరిశెట్టి శ్రీనివాస్ రావు, పోలీస్ సిబ్బంది ఉపేందర్, కన్నయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థపు రాజకీయాలు చేయొద్దు

## – భారతదేశానికి కాంగ్రెస్ పార్టీ మూలం
## – హాత్ సే హాత్ జోడా యాత్రలో పొదెం వీరయ్య



**మణుగూరు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని పగిడేర్ గ్రామపంచాయతీ ఎస్టి కాలనీ లో హత్ సే హాథ్ సంఘీభావ యాత్ర నిర్వహించారు ఈ యాత్రకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య హాజరయ్యారు. ఎస్టి కాలనీ నందు హాథ్ సే హాథ్ సంఘీభావ యాత్ర భాగంగా గడపగడప కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. భద్రాచలం శాసనసభ్యులు పోదెం వీరయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అరాచకాలను ఎండగడుతూ స్థానిక ప్రజలకు వారు చేస్తున్న పథకాల గురించి జరుగు అక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ వచ్చాక ప్రజల్లో పథకాలను తీసుకొస్తూన్నట్లు నటిస్తూ ప్రజలకు ఏమాత్రం మంచి జరిగిందో ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని ప్రభుత్వం ఏర్పడే ముందు కేసీఆర్ మేనిఫెస్టోలో పెట్టిన పథకాలలో ప్రజలకు ఎన్ని పథకాలు తీసుకొచ్చారు ప్రజల గమనిస్తునే ఉన్నారని తెలియజేశారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు ఎన్ని కుటుంబాలకు అందుతున్నాయి అనేది స్థానిక ఈ పంచాయతీలో చూడొచ్చు,నిరుపేదలకు రెండుపడకల పక్క ఇల్లు ఇస్తామని చెప్పి మండలం మొత్తం మీద ఎన్ని ఇల్లులు నిర్మించారో మనమందరం చూస్తూనే ఉన్నాం. హస్తం గుర్తు పెట్టుకొని గెలిచిన ఎమ్మెల్యే కూడా ఈరోజు తల్లిపాలు తాగి తల్లి రొమ్ము గుద్దిన విధంగా ఉందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గానికి వందల కోట్లు తీసుకొచ్చారని చెప్పుకుంటున్న ఈ ప్రస్తుత ఎమ్మెల్యే సిసి రోడ్లు డ్రైన్లు బిటి రోడ్లోకు వేషమని చెప్పుకుంటూ ఎంతవరకు పూర్తి చేశారు చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. ఒక పార్టీ గుర్తు మీద గెలిచి తన నమ్మి గెలిపించిన ప్రజలను మోసం చేసి ఇంకో పార్టీలో హోదాను అనుభవిస్తూ ప్రజల్లో అభివృద్ధి చేస్తున్నట్లు నటిస్తున్న ఈ ఎమ్మెల్యే వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తప్పక బుద్ధి చెబురని భద్రాచలం శాసనసభ్యులు పోదేం వీరయ్య తీవ్రంగా విమర్శించారు. తదుపరి నా పుట్టుకే కాంగ్రెస్ పుట్టుకని మిగతా ఎమ్మెల్యేలు లెక్క నేను ఆ పార్టీ ఈ పార్టీ అంటూ మారలేదని నా తుది శ్వాస ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని తెలియజేశారు. మణుగూరు మండల అధ్యక్షుడు పిరినకి నవీన్ మాట్లాడుతూ భారతదేశంలో రాహుల్ గాంధీ చేసిన భారత్ జూడో యాత్రకు ఎనలేని ఆదరణ పొందినందువల్ల కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా వారిపై పరువు నష్టం కేసు వేయించి తన ఎంపీ సభ్యత్వానికి రద్దు అయ్యేలా చేశారు. రాష్ట్రంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేస్తున్న హాథ్ సే హాథ్ జోడో సంఘీభావంగా యాత్రను మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామపంచాయతీలో మొదటగా ప్రారంభించినందుకు సంతోషిస్తున్నట్లు తెలియజేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రాష్ట్రంలోనూ దేశంలోనూ అధికారాన్ని చేపడుతుందని అధికారం వచ్చాక ప్రజలకు మంచి చేయాలి అంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని అధికారంలో రాగానే తక్షణమే రెండు లక్షల రుణమాఫీ పంటకు గిట్టుబాటు ధర నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం కన్వీనర్ కాటిబోయిన నాగేశ్వరరావు,పినపాక మండల అధ్యక్షులు గోడిసాల రామనాథం,పగిడేరు ఎస్ కాలనీ సర్పంచ్, తాటి సావిత్రి,పగిడేరు మాజీ సర్పంచ్ తాటి బిక్షం ,బూర్గంపాడు మండల స్థానిక నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో ప్రమోషన్లు, బదిలీలు వెంటనే జరపాలి

## – టీఈఏ గురుకులం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. శ్యామ్‌కుమార్



**దమ్మపేట, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లో ఏళ్ల తరబడి పెడింగ్ లో ఉన్న ప్రమోషన్లు మరియు బదిలీలు వెంటనే జరపాలని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ఉద్యోగుల సంఘం టి. ఇ. ఏ. రాష్ట్ర అధ్యక్షులు ఎస్ .శ్యామ్ కుమార్ ఈరోజు స్థానిక దమ్మపేటలో జరిగిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ ముఖి కార్యక్రమంలో పాల్గొని విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ప్రమోషన్లు మరియు బదిలీలను వెంటనే కోర్టు కేసు సంబంధం లేకుండా గురుకులాల్లో తక్షణా వేసవి సెలవల్లో పూర్తి చేయాలని , దానికి అనుగుంగానే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఎమ్మెల్సీ గారి ద్వారా తెలియజేస్తూ వినతిపత్రాన్ని ఇచ్చారు.. వేసవి సెలవులలో బదిలీలు, ప్రమోషన్స్ జరిగితే వచ్చే విద్యా సంవత్సరానికి ఎటువంటి ఆటంకం ఉండదని చాలా గురుకులాలు ఇంఛార్జి లతో నడుస్తున్నాయని కావున , ప్రమోషన్స్, బదిలీలు లకు సంబంధించిన గైడ్లైన్స్ , సర్కులర్ రూపం లో విడుదల చేయాలనీ కోరారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సమాధానం ఇస్తూ త్వరలో రాష్ట్ర గురుకుల కార్యదర్శి రోనాల్ రోజ్ ని కలిసి వెంటనే గురుకులాల్లో ప్రమోషన్ లో బదిలీలను చేయిస్తానని, అదే విధంగా గిరిజన సంక్షేమ గురుకులా ల లో పనిచేస్తున్న పార్ట్ టైం ఉద్యోగుల సమస్యను పరిష్కరిస్తానని మరియు అనేక పెండిగ్ సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించగలనని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ గురుకుల ఉద్యోగుల సంఘం తరుపున రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ కుమార్ ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ముగిసిన జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్

## – బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం వేదికగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం సాధన గ్రౌండ్ నందు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మరియు 9వ వార్డు కౌన్సిలర్ మోరే రూప విచ్చేసి రన్నర్స్ కప్ పదివేల రూపాయలు క్యాష్ మనీ తన చేతుల మీదుగా అందజేశారు. విన్నర్స్ కి మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి మేడం గారు విన్నర్స్ మరియు 15 వేల రూపాయల క్యాష్ మనీ ని అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముత్యాల రాజేష్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మైలవరపు రామకృష్ణ జిల్లా అధ్యక్షులు శ్రీనాథరాజు వెంకటపతిరాజు , టౌన్ అధ్యక్షులు అడిచర్ల గణేష్ , మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, మండల కోశాధికారి సుశీల్ జిల్లా మాజీ కోశాధికారి వనచర్ల రామకృష్ణ రావు మరియు మండల లీడర్స్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు రోజువారీ వేతనం రూ. 600 ఇవ్వాలి

## – ప్రజాపంథా పార్టీ నాయకులు నిమ్మల రాంబాబు



**పాల్వంచ రూరల్, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** పాల్వంచ మండల పరిధి లోని దంతేల బోర గ్రామంలో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు.నిమ్మల రాంబాబు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా,రోజువారి వేతనం సరిపడా ఇవ్వకుండా ఉపాధి కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు గత ప్రభుత్వాలు ఇచ్చినట్లుగా 12 రకాల నిత్యవసర సరుకులు ఇవ్వకుండా.బియ్యం మాత్రమే ఇస్తూ ప్రజల ఆర్థిక స్థితిగతులను చిన్నాభిన్నం చేస్తున్నాయని. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ సంవత్సరాలు గడిచినా.ఇవ్వని పరిస్థితి ఏర్పడిందని అన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరి విషయంలో పారదర్శకత పాటించకుండా రాజకీయ పలుకుబడి కలిగిన లేదా లంచాలు తీసుకుని ఇండ్లు ఇస్తున్నారని.ఇలాంటి దోపిడీ ప్రభుత్వ పాలకుల విధానాలను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు ఈ దోపిడీకి వ్యతిరేకంగా పేద ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యన్నం.నాగిరెడ్డి,అంచా శ్రీను,యస్ చంద్రం,తట్టుకోల్ల మల్లికార్జున్ రావు,పి శ్రీను,కే రాంబాబు,యన్ అన్న పూర్ణ,ఎ.కవిత,టి వెంకటరమణ,పి సత్యవాణి,బి.లతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు సేమియా వస్తువులు పంపిణీ



**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** రంజాన్ పండుగను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ అడ్వకేట్ మద్ది శ్రీనివాసరెడ్డి సహకారంతో మండల పరిధిలోని నేలకొండపల్లి గ్రామంలో ముస్లింలకు రంజాన్ తోఫాను (సేమియా వస్తువులు) నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ హుస్సేన్ చేతుల మీదుగా శుక్రవారం సుమారు వందమందికి రంజాన్ తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరి, సోదరులకు ఎంతో పవిత్రమైనదన్నారు. చిన్న, పెద్ద, బీద, ధనిక అనే తేడా లేకుండా రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో అందరూ జరుపుకుంటారన్నారు. ముస్లిం సోదరులందరికీ అల్లా దీవెనలు ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు కొంగర కోటేశ్వరావు, నేలకొండపల్లి మండల మైనార్టీ సెల్ నాయకులు షేక్ సుభాన్, ఎస్కే సత్తార్, ఎస్కే కాజామియా, ఎస్కే అహ్మద్, షేక్ సలాం ,షేక్ రహీం ,షేక్ జహీర్ షేక్ మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చుతో బోరు వేయించిన లెక్కల మాస్టారు



**కల్లూరు, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** కన్నతల్లిని, పుట్టిన ఊరుని మరువని వాడు మహోన్నతుడవుతాడని చరిత్ర చెపుతుంది. చరిత్ర అంటే కథనాలు కాదు, పది కాలాలపాటు గుర్తుండి పోయే పని చేయటం, పదిమందికి ఉపయోగపడే విధంగా మసులుకోవటం.అదే తోవలో ఓ లెక్కల మాస్టారు ముందుకు వచ్చారు. తాను చదువుకున్న పాఠశాలకు ఏదో చేయాలనే తాపత్రయమే పాఠశాల పిల్లలకు త్రాగునీరు అందించేందుకు తొలి అడుగు వేశారు. చంద్రుపట్ల జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లెక్కల మాస్టారు దొడ్డపునేని శ్రీనివాసరావు. చంద్రుపట్ల హైస్కూల్లో విధులు నిర్వహిస్తూ లెక్కలు మాస్టారుగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన తన సొంత ఖర్చుతో సుమారు 50 వేల రూపాయలతో బోరు వేయించి ఉదారత చాటుకున్నారు. తన స్వస్థలం, తాను చదువుకున్న జడ్పీహెచ్ఎస్ పాఠశాల తనను ఉన్నత స్థాయికి ఎదిగేలా లెక్కలు మాస్టారుగా విద్యార్థిని, విద్యార్థులకు గుర్తుండి పోయేలా నిలబెట్టిందని అన్నారు. అదే పాఠశాలలో చదువుకుంటున్న పిల్లల దాహాన్ని తీర్చేందుకు బోరు వేయించానని అన్నారు. పిల్లల దాహాన్ని తీర్చాలని లక్ష్యంతో గతవారం రోజులుగా ఊర్లో ఉన్న మిత్రులతో కలిసి వారి సలహాల మేరకు వేయించడం జరిగిందని తెలిపారు. లెక్కల మాస్టర్ నిర్ణయానికి గ్రామ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు కాటమనేని వెంకటేశ్వరరావు, వల్లభనేని శ్రీను, జక్కంపూడి కిషోర్, పైళ్ల విశ్వనాథం, వల్లభనేని రవి, భద్రయ్య, ఉపాధ్యాయులు మధు, చావా శ్రీనివాసరావు, శర్మ, పద్మ, ఉషా, మహాలక్ష్మి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాను రక్తహీనత రహిత జిల్లాగా మార్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి

### – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, ఏప్రిల్ 21 (మనం బ్యూరో) :** ఖమ్మం జిల్లాను రక్తహీనత రహిత జిల్లాగా మార్చేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ లోపం నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులలో రక్తహీనత బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి టీచర్ల ప్రథమ లక్ష్యం అని, వైద్య శాఖ సిబ్బంది సమన్వయంతో అంగన్వాడి కేంద్రాలలోనే ఐరన్, ఫ్లోరిక్ యాసిడ్ మాత్రలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు, అదేవిధంగా గర్భిణీలలో రక్తహీనత బారిన పడకుండా విధిగా హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఆరోగ్య జాగ్రత్తలు సూచించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తక్కువ బరువుతో ఉన్న పిల్లలు, అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలను ప్రతి శుక్రవారం స్థానిక పబ్లిక్ హెల్త్ కేర్ సెంటర్లో వైద్య పరీక్షలు నిర్వహించి సాధారణ స్థితికి వచ్చేవరకు ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా సంక్షేమ అధికారిని సిహెచ్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాంబాబు, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పి.సంపత్, జిల్లాలోని సిడిపివోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన చెక్కులను స్థానిక బిఆర్ఎస్ ఆఫీస్ నందు మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ మండల ఎంపీపీ దేవరకొండ శిరీష , మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు , కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి, భీమవరం ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు , ఎర్రుపాలెం ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి , పెద్ద గోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు ,స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు , కండ్రిక రాము చేతుల మీదుగా ఏడు మంది రెండు లక్షల 61 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీపాలశెట్టి తిరుపతిరావు, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి , గుర్రాల పుల్లారెడ్డి , మల్లవరపు బాలాజీ , సింహాద్రి వెంకటేశ్వరరావు , బనగండ్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు రామిరెడ్డి , మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి , ఎర్రుపాలెం టౌన్ పార్టీ కార్యదర్శి షేక్ హుస్సేన్ ,మహిళా మండల్ సభ్యురాలు సరోజిని ,కాలసాని వెంకటనారాయణ , లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డు పంపిణీ



**మధిర, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** మధిర మండలంలోని సిరిపురం యస్ సి కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఆ తరగతిలో మొదటి మరియు రెండవ మరియు మూడవ స్థానంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. అదేవిధంగా ప్రతి తరగతిలో ఎక్కువ రోజులు పాఠశాలకు హాజరైన విద్యార్థులలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు.

## కలెక్టర్‌ని కలిసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని



**భద్రాచలం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ ని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం నియోజకవర్గం లోని వున్న పెండింగ్ పనులు డబుల్ బెడ్రూం ఇల్లు, అంతర్గత రోడ్స్, వివిధ అభివృద్ధి పనులను త్వరతిగతిన పూర్తి చేసేవిడంగా చర్యలు తీసుకోవాలి అని అదేవిధంగా భద్రాచలం పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి అని కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ బాలసాని తెలిపిన అన్ని విషయాలను అతిత్వరలో పూర్తి చేస్తాము అని హామీ ఇచ్చారు .

# దళారులు రీ ఎంట్రీ...నా..!

### – తొలి కొనుగోలు కేంద్రంలో ఒక్క బస్తా కూడా పోలే..!
### – ససేమీరా అంటున్న మిల్లర్లు.. ఆందోళనలో రైతన్నలు
### – మిల్లర్లతో మాట్లాడతాం.. అధైర్య పడొద్దు అంటున్న అధికారులు



**కల్లూరు, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** రైతుల సంక్షేమం కోసం దళారుల చేతిలో దగా పడవొద్ధ ని, తాను పండించిన పంటకు తగిన గిట్టుబాటు ధర కల్పించేందుకు, రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు రైతుల వద్ద నుండి ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేసేందుకు సొసైటీలు, సెర్ఫ్ సంస్థల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలోని మొట్టమొదటి కొనుగోలు కేంద్రం మండలంలో పుల్లయ్య బంజర గ్రామపంచాయతీ నందు మల్లిక గ్రామ సమైక్య ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. అట్టహాసంగా ప్రారంభించిన కొనుగోలు కేంద్రం దాదాపు పది రోజులు గడుస్తున్న ఇంతవరకు ఒక్క బస్తా కూడా బయటికి పోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆశయం గొప్పదైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు గగ్గోలు పెట్టక తప్పడం లేదు. రోజులు గడుస్తున్నాయే తప్ప ఖచ్చితమైన సమాధానం దొరకటం లేదని అంటున్నారు. అసలు కొంటారా..? కొనరా..? అనే సందేహం వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటివరకు ఏ మిల్లులకు అటాచ్మెంట్ చేశారో స్పష్టత ఇవ్వడం లేదు. అవకాశం కోసం ఎదురు చూస్తున్న దళారుల ఎంట్రీతో రైతన్నలు అయోమయంలో పడ్డారు. అధికారులు నాణ్యమైన ధాన్యాన్ని అందించమని అంటుంటే దళారులు మాత్రం పచ్చి వడ్లనే కొనుక్కొని వెళుతున్నారని రోజులు తరబడి కల్లాల చుట్టూ అధికారులు వెంట తిరుగుతున్న రైతులు మాత్రం ఎదురుచూడక తప్పట్లేదు. రైతుల అలసత్వాన్ని వ్యాపారమే లక్ష్యంగా గిట్టుబాటు ధరతో సంబంధం లేకుండా ఎదుటివారి అవకాశాన్ని బట్టి అలవ సులవగా రైతులు వద్ద కొనుగోలు చేస్తున్నారు. పది రోజులు గడిచిన ఒక్క బస్తా కూడా బయటికి పోలేదంటే ఇంకా ఎన్ని రోజులు పడుతుందోనని భయంతో దక్కిన వరకు చాల్లేనని రైతులు దళారులను ఆశ్రయించక తప్పట్లేదు. కొంతమంది రైతులు సమస్యను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రైతుల ఫిర్యాదు మేరకు స్థానిక బిఆర్ఎస్ నాయకత్వం స్పందించి ఆలస్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత రెండు సీజన్లో కొన్న ధాన్యమే ఇప్పటికీ అధిక మొత్తంలో నిల్వలు ఉన్నాయని మరల కొంటె ధాన్యం నిల్వ చేయడానికి అవకాశం లేదని తెలిపారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 65 రైస్ మిల్లులో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉందని అన్నారు. నేరుగా పచ్చి వడ్లను కొంటున్న దళారులు గోడౌన్లలో నిల్వ ఉంచటం లేదు. ఆ ధాన్యం కూడా మిల్లర్ల వద్దకే చేరుతుందని అన్నారు. ప్రభుత్వం వద్ద నుండి కొనుగోలు చేయడానికి అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. మిల్లర్లతో చర్చించి రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు. శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జెసి మధుసూదన్ రావు మాట్లాడుతూ మిల్లర్లతో మాట్లాడతానని రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇస్తూ వెంటనే కొనుగోలు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. సాధ్యమైనంతవరకు స్థానిక మిల్లర్లతో మాట్లాడుతానని వాహనాల సమస్య లేకుండా ట్రాక్టర్ ద్వారా ధాన్యాన్ని మిల్లులకు తరలించమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి మెరుగు విద్యాచందన, కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, జడ్పిటిసి కట్ట అజయ్ బాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలేపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, స్థానిక సర్పంచ్ పెద్దబోయిన కృష్ణవేణి, పెద్దబోయిన మల్లేశ్వరరావు,పెద్దబోయిన నారాయణరావు, సివిల్ సప్లై అధికారులు, మండల వ్యవసాయ అధికారి రూప, అధికారులు పాల్గొన్నారు.

## మధిర ఆర్టీసీ డిపో నందు కార్పొరేట్ పాఠాలు



**మధిర, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** తెలంగాణ ఆర్టీసీ ఎండీ వి సి సజ్జనార్ సూచన మేరకు మధిర డిపో నందు శుక్రవారం కండక్టర్లకు టి ఏ సి టి కార్యక్రమం ను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎస్ దేవదానం మాట్లాడుతూ ప్రయాణికులే ఆర్టీసీ కి దేవుళ్ళు అని వారు లేకపోతే ఆర్టీసీ లేదు అని వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి చిరునవ్వు తో వారిని బస్సు లోనికి ఆహ్వానించి కోరుకున్న చోట దింపాలని,కొద్ది రోజుల నుండి ఆర్టీసీ లో ఓ అర్ (ఆక్యూపెన్సి) రేషియో తగ్గిపోయిందని తిరిగి మరలా ప్రయాణికులతో బస్సులు కళ కళ లాడాలంటే ప్రయాణికులను ఆకట్టుకునేందుకు కండక్టర్ లకు ఈ టి ఏ సి టి ప్రోగ్రాం ను ఏర్పాటు చేయటం జరిగిందని, ఇంతకముందు కండక్ట్ చేసిన ఓ జీ యం యస్ ప్రోగ్రాం ద్వారా సంస్థ ఆక్యూపెన్సి రేషియో 62 నుండి 68 కి పెరిగిందని ఇప్పటి టి ఏ సి టి ప్రోగ్రాం ద్వారా అది 72 కి పెంచాలని ఎండీ అన్నారు. అనంతరం ఆర్టీసీ కండక్టర్లను మరింత ఉత్తేజ పరిచేందుకు ఎంతో అనుభవం కలిగిన లెక్చరర్స్,బ్యాంకు మేనేజర్స్ మరియు ఎల్ ఐ సి మేనేజర్స్ తో క్లాస్ లు ఏర్పాటు చేయటం జరిగిందని అందులో భాగంగానే మధిర సి పి ఎస్ స్కూల్ ,ప్రధానోపాధ్యాయులు దయానంద్ గెస్ట్ గా వచ్చి కండక్టర్ లు ప్రయాణికులతో ఎలా మమేకమై ఉండాలో, ఎలా మాట్లాడితే వాళ్ళు సంతృప్తి చెందుతారో వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ఉపాధ్యాయులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మధిర, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** మధిర మండలం పరిధిలో రాయపట్నం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులు అనంత చార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అందుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 1/59,1/70 పీసా చట్టాలను పటిష్టంగా అమలు పరచాలి

### – అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీన పరచుకోవాలి
### – భూ అక్రమ దారులు పొందిన పట్టాలను రద్దు చేయాలి
### –భూ ఆక్రమ దారులపై ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** పాల్వంచ రెవిన్యూ గ్రామంలో సర్వే నెం.1 నుండి 999లో ఎ్ఛ 15,525 విస్తీర్ణం షెడ్యూల్ తెగల భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టి, ఆదివాసీ హక్కులు, చట్టాలకు విరుద్ధంగా భూ అక్రమ దారులు పొందిన పట్టాలను రద్దు చేసి ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని, 1/59, 1/70 పీసా చట్టాలను పటిష్టంగా అమలు పర్చుటకై ఆదివాసి జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివాసుల భూ సమస్యలపై పాల్వంచ తహశీల్దార్కా ర్యాలయం ముందు రిలే దీక్షలు నిర్వహించారు. ఆదిమ ఆదివాసీ సంక్షేమం హక్కుల పరిరక్షణ సంఘం వ్యవస్థాపకుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోయం సత్యనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాడిశ బిక్షం దొర, అశ్వారావుపేట అధ్యక్షులు ఊకె ముక్తేశ్వర్ రావు మరియు ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచ తహసిల్దార్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా సోయం సత్యనారాయణ మాట్లాడుతూ పాల్వంచ రెవిన్యూ గ్రామంలో షెడ్యూల్ భూభాగమైన సర్వే నెం.1 నుండి 999 వరకు ఎ 15,525 కుం్ఛ విస్తీర్ణ భూ భాగం పూర్తి షెడ్యూల్ ప్రాంతం.1/59, 1/70 చట్టాలు అమలు ఉన్న ప్రాంతం, కావున పాల్వంచ రెవిన్యూ గ్రామాలో ఎ్ఛ 15,525 కుం్ఛ విస్తీర్ణ భూభాగం పూర్తి షెడ్యూల్ ప్రాంత భూభాగమని అన్నారు. పాల్వంచ రెవిన్యూ గ్రామంలో సర్వే నెం.444,727,817,999 లలో బై నెంబర్లు ఏర్పాటు చేసుకొని 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణాలు, ప్లాట్లు చేసి ప్రభుత్వ భూములను పట్టా భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారాలు యదేచ్ఛగా,ఇష్టరాజ్యంగా ఆదివాసీ హక్కులను చట్టాలకు భంగం కల్గిస్తూ వ్యవహరిస్తున్నారని అన్నారు ఇప్పటివరకు ఒక్క ఎల్ టి ఆర్ కేసులు కూడా నమోదు కాలేదన్నారు. పాల్వంచ రెవిన్యూ గ్రామంలో సర్వే నెం.817లో కుంటినాగులగూడెం గ్రామ పరిధిలో ఇటుకల ఫ్యాక్టరీలు, కొత్తగా కొబ్బరి తోటలు, ఇండ్ల నిర్మాణం అదే క్రమంలో కె.ఎల్.ఆర్



ఇంజనీరింగ్ కాలేజి ప్రాంతంలో బసవతారక కాలనీ, సీతానగర్ కాలనీలో ఫంక్షన్ హాల్ నకు అక్రమ రోడ్డు నిర్మాణాలు, ఇండ్ల నిర్మాణాలు 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ భూమీ కబ్జాలకు గురైందని సర్వే నెం.444లో జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో సబ్ డివిజన్ పేరున ఆదివాసీల పట్టా భూములను ప్రభుత్వ భూములను,భూమీ కబ్జాలకు గురైంది అన్నారు. సర్వే నం.727లో ఇష్టారాజ్యంగా సర్వే నెం.999లో షెడ్యూల్ ప్రాంత భూభాగం షెడ్యూల్ ప్రాంత భూ బదాలయింపు నియమ నిబంధనలకు విరుద్దంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు,భూ వ్యాపారాలు చేస్తూ షెడ్యూల్ ప్రాంతాలను బొందల గడ్డగా మారుస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు. సర్వే నెం1 నుండి 999 ఎ్ఛ 15,525 కుం్ఛ విస్తీర్ణం షెడ్యూల్ తెగల భూములను అన్యాక్రాంతాన్ని అరికట్టాలన్నారు. ఆక్రమణదారులపై ఎల్టిఆర్, పిఓటి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,సోయం చిన్నారి,పాల్వంచ పట్టణ అధ్యక్షులు కుర్సం రమేష్,రూరల్ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేష్, చుంచు వెంకట్,కల్తీ పాపయ్య,సడియం రాజేశ్వరరావు, ఎద్దం ప్రభాకర్,సోయం కృష్ణ కుమార్,కోంద్రు శ్రీరాములు, కోంద్రు సత్యనారాయణ,పద్దం నాగరాజు,కొంద్రు పద్మ,ఊకే పెద్దమ్మాయి సడియం వెంకటేష్, తానం లక్ష్మీ వగ్గేల భద్రం రత్తమ్మ, పద్మ, నాగమణి,మరియు ఆదివాసీ మహిళలు నాయకులు పాల్గొన్నారు.

# 25న జరిగే బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయండి

### – బీఆర్ఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి

**ఇల్లందు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏప్రిల్ 25న నిర్వహించుకోనున్న బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డిపిలుపునిచ్చారు.. బి ఆర్ ఎస్.పార్టీ పటిష్టతకు ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు నెంబర్ లు టిఆర్ఎస్ పార్టీ అభిమానులు వివిధ స్థాయిలో కొనసాగుతున్న పార్టీ శ్రేణులు ఈనెల 25వ తేదీన ఇల్లెందు పట్టణ కేంద్రం వ్యవసాయ మార్కెట్ నందు నిర్వహించ తలపెట్టిన బీ ఆర్ ఎస్ పార్టీ ఆత్మీయ సభను విజయవంతం చేయాలని కోరారు.. ఇదే తరుణంలో ఇల్లందు మండలం పోలవరం గ్రామపంచాయతీలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు వివిధ స్థాయిలలో కొనసాగుతున్న పార్టీ శ్రేణులు టిఆర్ఎస్ పార్టీ జడ్పీటీసీలు ఎంపీటీసీలు కౌన్సిలర్లు ఏప్రిల్ 25న ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించుకున్న టిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు అభివృద్ధి లో భాగంగా రోడ్లు డ్రైనేజీలు ఎలక్ట్రిసిటీ అంశాలపై సుదీర్ఘ సమావేశాలు నిర్వహించుకోనున్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఇల్లందు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్



తివారి, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు యలమద్ది రవి . జనగాం కోటేశ్వరరావు . శీలం రమేష్ . కంభంపాటి రేణుక. బొంబాయి తండా మల్సూర్. జగన నాయక్ ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, ఎస్కే పాషా, పర్రే శ్రీనివాస్, సెక్రెటరీ సునేష నాయక్, ఆర్గనైజర్ సెక్రెటరీ సనా రాజేష్, రాఘవరపు రాకేష్, టౌన్ కమిటీ వసంతరావు, ఇల్లందు పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి గిన్నారపు రాజేష్,ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి సత్తా లహరికృష్ణ, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షురాలు గండ్రతి చంద్రావతి, బోప్పి భాగ్యలక్ష్మి. ఏంరా భయ్యా తదితరులు పాల్గొన్నారు....

# రైతు పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలి

### –25న ఆలేరుకు తరలిరండి
### – పి వై ఎల్ ప్రధాన కార్యదర్శి మోకాళ్ళ రమేష్

**ఇల్లందు, ఏప్రిల్ 21 (మనం న్యూస్)** : ఇల్లందు మండలం సుదిమల్ల గ్రామ పంచాయతీ కొల్లాపురం గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకాల రమేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న



రైతు వ్యతిరేకమైన విధానాల వల్ల రైతు ఆత్మహత్యలు పెరిగి పోతున్నాయని, రైతు రుణాలను రద్దుచేస్తామని ప్రకటించిన కేసీఆర్ ప్రభుత్వం 8 సం.రాలుగా మోసం చేస్తుందని,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,కౌలు రైతులకు రైతుబంధు అమలు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోకాళ్ళ రమేష్ డిమాండ్ చేశారు. కేసిఆర్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను మానుకోని వ్యవసాయ అన్ని రుణాలను రద్దుచేయాలని,పంటలకు కనీస మద్దతు ధరనుకల్పించాలని,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏప్రిల్ 25 26 27 లలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమ గోడపత్రికను ఇల్లందు మండలం కొల్లాపురాలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పంట భూములను కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభుత్వం అప్పగిస్తుందని రైతుకు మనుగడ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం విధానాలను రూపొందిస్తుందని ఆయన విమర్శించారు రైతు సమస్యల పరిష్కారానికి ఆలేరులో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం, పి వై ఎల్ మండల నాయకులు రావూరి ఉపేందర్, మోకాళ్ళ సుగుణ, మోకాళ్ళ ముత్తయ్య, కూరాకుల కృష్ణ, గోళ్ళ వెంకన్న,మూగల రమేష్,గాని లింగస్వామి,కుంజ రామచందర్, యాదయ్య, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# 7 వ గార్డెన్ ఫెస్టివల్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయానికి గోల్డెన్ ట్రోఫీ

### – జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న అటవీ డివిజనల్ అధికారి, ఆసాళ్ళ అప్పయ్య కు అభినందన

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి)** : 7 వ గార్డెన్ ఫెస్టివల్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయానికి గోల్డెన్ ట్రోఫీ, ప్రశంసా పత్రంతో పాటు మెమెంటో రావడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. ఐడిఓసి కార్యాలయాలల్లో పచ్చదనం పెంపొందించుటకు చేపట్టిన చర్యలపై రాష్ట్ర స్థాయి అధికారుల బృందం



రాష్ట్రంలోని ఐడిఓసి కార్యాలయాలను సందర్శించినట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహించిన 7వ గార్డెన్ ఫెస్టివల్ బహుమతులు ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఉద్యాన శాఖ సంచాలకులు హనుమంతరావు చేతుల మీదుగా జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న గోల్డెన్ ల్ ట్రోఫీ, ప్రశంసాపత్రంతో పాటు మెమెంటో అందుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ ఐడిఓసి కార్యాలయంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో 205 పలు పూలు, పండ్లు, నీడ నిచ్చే మొక్కలతో పాటు పలు, ఔషధ గుణాలు కలిగిన వివిధ రకాల మొక్కలు నాటినట్లు చెప్పారు. వివిధ రకాల మొక్కలు, లాన్ తో ఐడిఓసి కార్యాలయం పచ్చిక బయళ్ళను సంతరించుకుందని చెప్పారు. భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కనే ఉండటంతో ప్రజలు ఐడిఓసి కార్యాలయాన్ని సందర్శించడం జరుగుతున్నదని చెప్పారు. పచ్చదనాన్ని సంతరించుకున్నట్లు . మొక్కలు, లాన్ ఏర్పాటుతో ఆహ్లాదకరంగా తయారు చేయుటలో విశేష కృషి చేసిన జిల్లా ఉద్యాన అధికారి జినుగు. మరియన్నను, అటవీ డివిజనల్ అధికారి, ఆసాళ్ళ. అప్పయ్య ను కలెక్టర్ అభినందించారు. మొక్కలకు సమృద్ధిగా నీరు అందించేందుకు 18 లక్షల వ్యయంతో అధునిక పాపప్స్ (నీళ్ల విరజిమ్మే) ను, బిందు సేద్యపు పరికరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ముస్లిం ఖబరస్తాన్‌ను శుభ్రం చేయడం హర్షణీయం

### – కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి) :** పవిత్ర రంజాన్ పండుగ నేపథ్యంలో పాల్వంచ నటరాజ్ సెంటర్ లోని ముస్లింలకు చెందిన పురాతన ఖబరస్థాన్ ( ముస్లిం స్మశాన వాటిక) ను శుభ్రం చేయించడం పై మున్సిపల్ అధికారులకు మైనారిటీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా కృతజ్ఞతలు తెలిపారు. ముస్లింలు పవిత్రంగా భావించే ముస్లిం స్మశాన వాటికలో పందులు సంచారం. చెట్లు.అపరి శుభ్రంగా ఉండటం తో ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వెంటనే మునిసిపాలటీ కమిషనర్ కు పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించడం హర్షణీయమన్నారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తమ సిబ్బందితో దగ్గరుండి శుభ్రం చేయించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు రేగా కాంతారావు శంకుస్థాపన



**మణుగూరు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు, ముత్యాలమ్మ నగర్ గ్రామం లో కొత్త ఆర్ ఆర్ కాలనీ మౌలిక సదుపాయాలు వసతులు సైడ్ కాలువ సిసి రోడ్ల నిర్మాణ పనులకు సుమారు 7 కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ ఏరియా నందు సుమారు కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు, తిర్లాపురం గ్రామంలో సుమారు 16 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు, రామానుజారం గోదావరి పుష్కర ఘాట్ వద్ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో 44 లక్షల రూపాయలు అంచనా అంచనా వ్యయంతో నిర్మించిన శ్రీరస్తు సింగరేణి కళావేదిక హాల్ ను ప్రారంభోత్సవం చేశారు, రామానుజారం గ్రామంలో సుమారు 9 కోట్ల రూపాయల 21 రూపాయల వివిధ రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, గుట్ట మల్లారం గ్రామం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల నందు డార్మెటరీ బ్లాక్ నిర్మాణం కోసం సుమారు 2 కోట్ల 70 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించనున్న పనులకు వారు శంకుస్థాపనలు చేయడం జరిగింది.తెలంగాణ సర్కార్ హయాంలో పల్లెలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని అన్నారు, గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేయడం హర్షనీయమని ఆయన కొనియాడారు, రానున్న ఏడాది కాల వ్యవధిలో గ్రామాల రూప రేఖలు మారుతాయని ఆయన అన్నారు, తెలంగాణ సర్కార్ లో అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో ముందుకు పోతున్నదని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు, రైతు బీమా, రైతు బంధు పథకాలతో రైతులను ఆదుకుంటుందఅన్నారు, గ్రామాభివృద్ధికి భారీగా నిధులు వెచ్చిస్తున్నదని తెలిపారు, దళితులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది అన్నారు, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలతో రాష్ట్రం పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలవడం సీఎం కేసీఆర్ ప్రభుత్వ గొప్పతనం అని ఆయన కొనియాడారు, ఏజెన్సీ ప్రాంత సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ప్రత్యేకంగా అన్నారు , సీఎం కేసీఆర్ నాయకత్వంలో మునిసిపల్ శాఖ మంత్రి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ గారి మార్గ నిర్దేశకత్వంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథంలో దూసుకుపోతుంది అన్నారు, నియోజవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నానని ఆయన అన్నారు, ప్రణాళిక బద్ధంగా సిసి రోడ్లు రహదారులు, మంజూరు చేసి వాటిని పూర్తి చేసేలా చూస్తున్నామన్నారు, పట్టణాలతో సమానంగా పల్లెల అభివృద్ధి చెందుతున్నాయని కితాభిచ్చారు, ప్రజలకు కావలసిన సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతున్నదని అన్నారు,

# కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** తిరుమలాయపాలేం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామ పంచాయతీలో మండల వైద్యశాఖఅధికారులు కంటి వెలుగు కేంద్రాన్ని ఎర్పటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై రెండవ కంటీ వెలుగు వైద్య శిభీరాన్నీ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎంపిపీ బోడ మంగీలాల్ నాయక్మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతుందని, మండల పరిధిలోని ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో కంటీ వెలుగు వైద్య శిబిరాలను మండల వైద్యాశాఖ అధికారులు విజయవంతంగా నిర్వహించారని, స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గారీ అదేశాల మేరకు మండల వ్యాప్తంగా పఖడ్బందిగా విజయవంతం గా నిర్వహించడం జరిగిందనీ, ఈ అవకాశాన్నీ స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకుని కోరారు.. ఈ కార్యక్రమంలో ₹స్థానిక జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ పావనీ,ఎంపీడీవో బాణోత్ జయరాం నాయక్,ఎపీఓ నర్సింహరావు,స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో నిరుపేద ముస్లింలకు మైనార్టీ నాయకుడు బషీద్ ఆధ్వర్యంలో శుక్రవారం సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్ష మేరకు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్ఫూర్తితో నిరుపేద ముస్లింలకు సరుకులు పంపిణీ చేయడం జరిగిందని, కెసిఆర్ ప్రభుత్వం రంజాన్ సందర్భంగా నిరుపేద ముస్లింలకు దుస్తులు, తోఫా పంపిణీ చేసినట్లుగా, నాకు చేతనైనంత నిరుపేద ముస్లింలకు సరుకులు పంపిణీ చేయగలిగానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వేముల హరీష్,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు వద్ది వెంకటేష్, ముస్లిం పెద్దలు ఖాన్, రఫీ,దర్గా వాలి, ఇమామ్, సుభాని, బాబి, సత్యనారాయణ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణి



**ఇల్లందు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఇల్లందు కరెంట్ ఆఫీస్ ఏరియాలో బీఎస్పీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఇల్లందు నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఇల్లందు లోని 100 నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర వస్తువుల కిట్సలను బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ రంజాన్ పండుగ నిరుపేదలు సమాజంలో సంతోషంగా జరపడానికి ఇస్లాంలో జకాత్ మెయిన్ స్తూపం ఎవరి దగ్గర అయితే ఏడున్నర తులాల బంగారం 52 1/2 తులాల వెండి సంవత్సరం వరకు నిల్వ ఉంటుందో లేక డబ్బుల రూపంలో బ్యాంకులో సంవత్సరం వరకు ఉంటుందో వారు తప్పనిసరి 100 కి రెండున్నర రూపాయల చొప్పున జకాత్ ముస్లింలకు ఇవ్వాల్సిందిగా ఇస్లాం బోధిస్తుంది రంజాన్ మాసంలో ఒక్క రూపాయి అల్లా కొరకు దానం చేస్తారో అల్లా తల ఒక రూపాయి కి బదులుగా 70 రూపాయల పుణ్యాం కల్పిస్తాడని ఇస్లాం బోధిస్తుంది. ఈ రంజాన్ మాసం హిందూ ముస్లిం భాయి భాయి ఎలాంటి తారతమ్యాలు లేకుండా సోదర భావంతో కలిగి ఉంటారన్నారు. కొన్ని మతతత్వ పార్టీలు హిందూ ముస్లింలు విభజించి వాళ్ల స్వలాభం కోసం పబ్బం గడుపుకుంటున్నారన్నారు. కుల మత ప్రాంతీయ భేదాలు లేకుండా సోదర భావంతో ఉండాలన్నదే ఈ రంజాన్ మాసం ప్రతీక అన్నారు.ఈ కార్యక్రమంలో మసీద్ పెద్దలు మహమ్మద్ ఇబ్రహీం ఇమామ్ ఖాతీబ్, మౌలానా మహమ్మద్ ఇనయతుల్ల రషీది, బాబా, బీఎస్పీ జిల్లా నాయకులు లేతాకుల కాంతారావు, రాయల శ్రీనివాస్, పప్పుల గోపీనాథ్, నియోజకవర్గ మండల నాయకులు నాయకులు అజ్మీర వెంకన్న, శ్రీరాములు, చిలుమల శ్రీనివాస్, మానుకొండ ఆనందరావు మహిళలు పాల్గొన్నారు.

# ఎస్బీఐ శాఖ ఎదుట చలివేంద్రం ప్రారంభం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో దోసపాటి ధనలక్ష్మి, రామదాసు సౌజన్యంతో స్థానిక ఎస్బిఐ శాఖ ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎస్బిఐ మేనేజర్ ప్రారంభించారు. చలివేంద్రం వద్ద ఎస్బిఐ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి తాపం నుండి ఉపశమనం పొందేందుకు గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఎలమద్ది లెనిన్, కార్యదర్శి పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, కోశాధికారి భువనగిరి యుగంధర్, వల్లంచెట్ల భాస్కరరావు, గెల్ల జగన్మోహన్రావు, వెంకటాచారి, చావా గణపతిరావు, పచ్చ తిరుపతయ్య, లింగస్వామి, కొంగర నారాయణరావు, వెంకటరమణ గుప్తా, దోసపాటి చంద్రశేఖర్, రామయ్య పాల్గొన్నారు.

# జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యతో మండల నాయకుల భేటీ



**ఇల్లందు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ . కోరం కనకయ్య ని నేడు ఇల్లందు పట్టణ క్యాంపు కార్యాలయంలో రాఘబోయిన గూడెం గ్రామ పంచాయతీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ పంచాయతీ పరిదిలోగల డబుల్ బెడ్రూం గృహ సముదాయ ప్రాంగణంలో తీవ్ర నీటి సమస్య నెలకొని ఉందని జిల్లా పరిషత్ నిధులతో బోర్లు ఏర్పాటు చేసి నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా గ్రామంలో అసంపూర్తిగా నిలిచి ఉన్న పలు ఆలయాల పునఃనిర్మాణం గురించి ప్రస్తావించగా,సానుకూలంగా స్పందించి ఆలయాల పునః నిర్మాణం కోసం తనవంతు సహాయ సహకారాలు తప్పక అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన్ను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ కున్సోత్ రాము, నాయకులు బియ్యన్ని సుధాకర్,శంకర్,ఆముధాల ప్రసాద్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో గేదె మృతి

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** మండల పరిధిలోని బీరోలు గ్రామంలో కరెంటు అధికారుల నిర్లక్ష్యం వల్ల లక్ష రూపాయల విలువగల పాడి గేద మృతి చెందింది. మూడు నెలల క్రితం కరెంటు స్తంభాల గుడి వైరు కిందికి వేలాడి తెగి ఉండటంతో విద్యుత్ అధికారులకు తెలియపరచిన పట్టించుకోలేదు. గొర్రెల కాపరి, బర్ల కాపరి కరెంటు వైర్ నరికి పక్కకి పెడదామని పలుమార్లు గ్రామ సర్పంచికి కరెంటు అధికారులకు చెప్పిన ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారు దీనికి ఫలితంగా లక్ష రూపాయల విలువ చేసే పాడి గేద మృతి చెందింది. పాడి గేద వివరాల్లోకెళ్తే తిరుమలయపాలెం మండలం బీరోలు గ్రామ నివాసి కమటం వీరస్వామి పాడి గేద ను డ్రోక్రా గ్రూపులో లోను ద్వారా పాడిగెదను లక్ష రూపాయలకు కొనుగోలు చేసినాడు అధికారుల నిర్లక్ష్యం వల్ల పాడి గేద కరెంట్ షాక్కు గురైంది. ఇట్టి విషయమై గ్రామస్తులు ప్రజలు కరెంటు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెన్నారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వందనపు నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని చెన్నారం గ్రామంలో సహకార సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోకుండా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు రచ్చ నరసింహారావు, మంకెన వెంకటేశ్వరరావు, సొసైటీ సీఈవో ఎస్ వి సత్యనారాయణమూర్తి, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతకు అందుబాటులో 'న్యాయం'

## – జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు గ్రామాలలోని రైతులకు వ్యవసాయ సలహాలు, న్యాయ సహాయాన్ని ఉచితంగా అందించడం కోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ భద్రాది కొత్తగూడెం ఆధ్వర్యంలో రైతు వేదిక, లోతు వాగు గ్రామం, లక్ష్మీదేవి పల్లి మండలంలో శుక్రవారం వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం(అగ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ) ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి ప్రారంభించారు. పంట సాగు నుంచి దిగుబడి వచ్చాక మార్కెట్లో సరైన మద్దతు ధర లభించక రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించే విషయంలో అవసరమైన న్యాయ సహాయాన్ని ఉచితంగా అందించడమే వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం ముఖ్య ఉద్దేశమని న్యాయమూర్తి తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొట్ట మొదటిసారిగా రైతు వేదిక లోతువాగు గ్రామంలో ప్రారంభించడం జరుగుతుందని మరో వారం రోజులలో భద్రాచలం, మణుగూరు,ఇల్లందు లలో ఈ వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. విత్తన చట్టం ప్రకారం సర్టిఫికెట్ పొందిన కంపెనీ నుండి విత్తనాలను సేకరించాలని, రైతులు విత్తనాలను కొనుగోలు చేసినప్పుడు రసీదును తమ దగ్గర పెట్టుకోవాలని తెలిపారు.గ్రామాలలోని రైతులకు వ్యవసాయ సలహాలు, న్యాయ సహాయం ను ఉచితంగా అందించడం కోసం పారాలీగల్ వాలంటరీ అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకుగాను న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దిశ స్కీమ్ లో భాగంగా రైతులకు చట్టాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.దీప, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె. అభిమన్యుడు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జె.మరియన్న, చీఫ్ లిగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్ రావు, లోతు వాగు సర్పంచ్ ప్రశాంత్, లక్ష్మీదేవి పల్లి ఎస్సై ప్రవీణ్, ప్రశాంతినగర్ సర్పంచ్ చంద్రశేఖర్, అసిస్టెంట్ కౌన్సిల్ జి. నాగ స్రవంతి, జనరల్ సెక్రెటరీ కాసాని రమేష్,ఆర్. రామారావు,సావు సంతోష్, పి.రామారావు, సీనియర్ న్యాయవాది లక్కినేని సత్యనారాయణ, మెండు రాజమల్లు, లక్మిదేవిపల్లి మండల వ్యవసాయ అధికారి రాకేష్, లోతు వాగు వ్యవసాయ విస్తరణ అధికారి లతా, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి) :** గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో బాలురకు శనివారం నుండి ప్రారంభమయ్యే సమ్మర్ క్యాంపు లలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్ )ఇన్చార్జి ఆర్ సి ఓ (గురుకులం) డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం నాడు సింగరేణి గిరిజన గురుకుల పాఠశాలలో స్పార్కులే సమ్మర్ క్యాంపు సంబంధించిన వాల్ పోస్టర్ లను ప్రిన్సిపాల్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిగొండ, సత్తుపల్లి ,తిరుమల పాలెం, మరిపెడ ,తదితర గిరిజన గురుకుల పాఠశాల నుంచి బాలురు 100 మంది ఈ క్యాంపు హాజరవుతారని, గండుగులపల్లి ,సింగరేణి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నుంచి 25 మంది బాలురు ,సింగరేణి ట్రైబల్ వెల్ఫేర్ ఎస్ ఓ ఈ ఖమ్మం, తిరుమలయపాలెం నుంచి 75 మంది బాలురు, హాజరవుతారని ఈ సింగరేణి క్యాంపులో దాదాపు 200 మంది బాలురకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తారని, ఈ స్పార్క్ సమ్మర్ క్యాంపులో బాలురకు ,బాలికలకు ఇంగ్లీష్, డ్రోన్ మేకింగ్, ఏరియా మోడలింగ్, సైన్స్ ఎక్స్పరిమెంట్, వివిధ ప్రాజెక్టులు తదితర అంశాలపై నిష్ణాతులతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ఎండలు ముదురుతున్నందున సమ్మర్ క్యాంపులో ముఖ్యంగా మంచినీరు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు ,మజ్జిగ ప్యాకెట్లు, మరియు మెడికల్ క్యాంపులను తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వివిధ మండలాల నుంచి విద్యార్థులు సమ్మర్ క్యాంపులో పాల్గొంటున్నందున పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, అలాగే వారి వెంట వచ్చే అధ్యాపకులకు కూడా సౌకర్యాలు కల్పించాలని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చాలా జాగ్రత్తగా నిర్వహించాలని ,ప్రతి ఒక్క విద్యార్థి ఈ సమ్మర్ క్యాంపులో వివిధ రకాలైన ఆటలతో పాటు వారి యొక్క మేధాశక్తిని పెంపొందించుకోవడానికి శిక్షణ ఇచ్చే పలు అంశాలను శ్రద్ధగా నేర్చుకునే విధంగా సంబంధిత అధ్యాపకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. సమ్మర్ క్యాంప్ నిర్వహణకు నియమించబడిన ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమ్మర్ క్యాంపులు విజయవంతం అయ్యేలా బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గామయ్య, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ అరుణకుమారి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం ఏరోజు కారోజు దిగుమతి చేసుకోవాలి : కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం, ఏప్రిల్ 21 (మనం బ్యూరో) :** 2022-23 రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్దనుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏరోజుకారోజు దిగుమతి చేసుకోవాలని మిల్లర్ల యాజమాన్యాలను, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో మిల్లుల బాధ్యులు, పౌరసరఫరాల, సహకార, ఐ.కె.పి, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కోనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. వేచి ఉంచే ధోరని ఉండరాదని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ సోములు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నాగరాజు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియోషన్ అధ్యక్షులు బొమ్మారాజేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రయాణికులతో మర్యాద ప్రవర్తనే సంస్థకు శ్రీరామరక్ష



**సత్తుపల్లి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఆర్టీసీ కండక్టర్లు ప్రయాణి కులతో మర్యాద ప్రవర్తన, చిరు నవ్వుతో పలకరింపు ఆర్టీసీ సంస్థకు శ్రీరామరక్ష అని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మేనేజింగ్ డైరెక్టర్ వి. సి. సజ్జనార్ ఆదేశానుసారం డిపో గ్యారేజ్ ఆవరణలో ఏర్పాటుచేసిన కండక్టర్లకు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రయాణికులను చిరునవ్వుతో పలకరిస్తూ, వారి పట్ల మర్యాద ప్రవర్తన ఉన్నట్లయితే సంస్థపై వారికి నమ్మకం ఏర్పడుతుందని, అప్పుడే ఆర్టీసీ అభివృద్ధి చెందుతుందని అన్నారు. సంతృప్తి చెందిన ప్రయాణికుడే ఆర్టీసీ ప్రచార సాధనమని సందర్భంగా తెలిపారు. ప్రతిరోజు 30 మంది కండక్టర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, శుక్రవారం నుండి బుధవారం వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆమె తెలిపారు. మొదటిరోజు శిక్షణ కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, శిక్షకులు కరుణాకర్, చిన్న నాగేశ్వరరావు, ఏ బి సి డి సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు కలెక్టర్ అనుదీప్ రంజాన్ శుభాకాంక్షలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి) :** జిల్లా కలెక్టర్ అనుదీప్ జిల్లా ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని చెప్పారు. దాతృత్వం, ధార్మిక చింతన కలయిక పవిత్ర రంజాన్ మాసమని ఆయన చెప్పారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని, ఈ పవిత్ర మాసంలో ఉపవాసదీక్షలు,ఆధ్యాత్మిక చింతన, దాన ధర్మాలు చేపడతారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే హరిప్రియ



**ఇల్లందు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఇల్లందు ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయం నుండి శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లిం సోదర సోదరీమణులంతా ఈద్ ఉల్ ఫితర్ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్ధనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని తెలిపారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని ఎం ఎల్ ఏ హరిప్రియ నాయక్ గుర్తుచేశారు. గంగా యమునా తెహజీబ్కు తెలంగాణ ప్రతీక అని, లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, వారి సంక్షేమానికి ప్రతి ఏటా భారీగా నిధులు కేటాయించి ఎన్నో కార్యక్రమాలు అమలుచేస్తున్నదని వివరించారు...

# లారీ పైనుంచి కింద పడి యువకుడి మృతి



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** టిప్పర్ లారీ పైనుండి కిందపడి మృతి చెందిన సఘటన మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామ చివరలో చోటుచేసుకుంది. స్థానికులు లారీ డ్రైవర్ తెలిపిన వివరణ ప్రకారం.. పల్లెగూడెం నికి చెందిన రాజు(26) గత కొంత కాలంగా లారీ క్లీనర్ గా పనిచేస్తున్నాడు శుక్రవారం ఖమ్మం నుండి మరిపెడ బంగ్లా కేంద్రానికి కంకర లోడు తీసుకెళ్తున్నాడు. తిరుమలాయపాలెం మండల పరిధి మహ్మదాపురం గ్రామ చివరలో లారీ లో రాజు నిద్రించించుండంగ లారీ ఎడమ వైపు ఉన్న డోరు లో నుండి కింద పడడంతో తలకు బలంగా గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వరాల శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,

# 'అచ్చేదిన్' పేరుతో 'సచ్చేదిన్' తెచ్చిన మోడీ

**– రాష్ట్ర రైతు సంఘం నాయకులు భాగం హేమంతరావు**
**– ఎర్రగడ్డ కొక్కిరేణిలో ఇంటింటికి ప్రజా పోరు యాత్ర**



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** అచ్చేదిన్ ఆగయా అంటూ అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ గ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల పెంపదలకు కారణమయ్యి దేశ ప్రజలకు సచ్చేదిన్ తీసుకొచ్చారని రాష్ట్ర రైతు సంఘం నాయకులు భాగం హేమంతరావు అన్నారు.బిజెపికి హటావో దేశ్ కి బచావో పేరుతో చేపట్టిన ఇంటింటికి ప్రజా పోరు యాత్రలో భాగంగా తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ, కొక్కిరేణి గ్రామాలలో 8వ రోజు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు, సిపిఐ మండల అధ్యక్షుడు బత్తుల రాధాకృష్ణ ఆధ్వర్యంలో సిపిఐ కేంద్రంలో అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ.. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల్లో మంటల్లో మోడీని కాల్చేయాలన్నారు. అనేక రేట్లు పెరిగిన ధరలతో సామాన్యులు బతకలేని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ధరలను నియంత్రించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. పెరిగిన ధరలను నియంత్రణ చేయకపోగ కుల మత రాజకీయాలలో పక్కదారి పట్టిస్తూ కులమతాలకు అతీతంగా దేశంలో ఉన్న ప్రజలందరికీ సమానమైన అవకాశాలు కల్పించాలనే రాజ్యాంగ మౌలిక సిద్ధాంతాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ప్రజల వ్యక్తిగత విశ్వాసాలకు ఆలోచనలకు అవకాశం లేకుండా ఏకపక్షంగా తాము చెప్పింది వినాలి, తినాలి ఉండాలని నియంతృత్వ ధోరణితో బిజెపి పరిపాలన సాగిస్తుందన్నారు భిన్నత్వంలో ఏకత్వం అయినా భారత రాజ్యాంగ స్ఫూర్తిని బిజెపి ధ్వంసం చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అత్యవసర పరిస్థితుల్లో దేశాన్ని రక్షించేందుకు సిపిఐ ప్రజా చైతన్య ప్రచార యుద్ధం ప్రారంభించిందన్నారు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా కార్పొరేట్ సంస్థలకు, అంబానీ అధానిలకు దార దత్తం చేస్తుందన్నారు. జాతీయమైన ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు కార్పొరేట్లకు అప్పగిస్తే ఇక రిజర్వేషన్లకు అర్థం లేకుండా పోయిందన్నారు. భారత రాజ్యాంగాన్ని చాప కింద నీరులా నిర్వర్గం చేసే కుట్రలను అమలు చేస్తున్న బిజెపిని తుద ముట్టించుకుంటే ప్రజాస్వామ్య వ్యవస్థ దేశంలో కనిపించకుండా పోతుందన్నారు అందుకే వచ్చే ఎన్నికల్లో బిజెపిని గద్దె దింపడమే లక్ష్యంగా ప్రజలు నడుం బిగించాలని భాగం హేమంత్ రావు అన్నారు. ఈ ప్రజాపోరు యాత్రకు తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ, కొక్కిరేణి గ్రామాల బిఆర్ఎస్, సిపిఎం కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జిల్లా నాయకులు ఎండి మౌలానా సిపిఎం మండల కార్యదర్శి కోమ్ము శ్రీను సిపిఐ మండల కార్యదర్శి బత్తల రాధాకృష్ణ సహాయ కార్యదర్శి సీమా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పేదలను సంతోషంగా ఉంచేందుకే 'తోఫా' పంపిణి

**– పేదల ఆకలిని గుర్తిస్తున్న టిఎన్ఆర్ ట్రస్టు, ఖాజీమ్ అలి అభినందనీయులు**
**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి) :** రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ తోఫాను అందిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ రాష్ట్ర నాయకులు నయిం ఖురేషి అన్నారు. పట్టణంలోని మేదరబస్తీ, బూడిదగడ్డ, మధురబస్తీ, రామవరం, పంజాబ్ గడ్డ, సఫాయి బస్తి, నేతాజి బస్తీలలో 800 మంది పేద ముస్లీంలను గుర్తించి వారికి పండుగకు అవసరమయ్యే తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ పేదల ఆకలిని గుర్తించి టీఎన్ఆర్ ట్రస్టు ఛైర్మన్ తాండ్ర వెంకటేశ్వర్రావు, ఆయన స్నేహితులు ఖాజీమ్ అలిలు తోఫా పంపిణికి తమ సహకారాన్ని అందించారని తెలిపారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా అన్ని పండుగలను జరుపుకొని ఆదర్శంగా నిలవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తోఫాలతో సరిపెట్టుకోకుండా ముస్లీం పేద కుటుంబాలకు అన్ని విధాలా ఆదుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు నిరుద్యోగ యువతకు రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. పండుగ సందర్భంగా ఈద్గాలు, మజీద్లలో మున్సిపల్ శాఖ, గ్రామపంచాయతీ శాఖలు పారిశుద్ధ్య పనులతోపాటు, విద్యుత్, నీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో నాయకులు వై.శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్కుమార్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, పి.సత్యనారాయణచారి, నేరెళ్ళ శ్రీనివాస్, ఎస్.కె. ఫహీమ్, పాటి మోహన్, పెయ్యాల రంగారావు, వాకపల్లి హరినాద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలకు పవిత్రమైన రంజాన్ పండుగలో ప్రార్థనలు, వారు చేసే ఉపవాసదీక్షలతో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని అన్నారు. రంజాన్ సందర్భంగా .ముస్లిములకు పవిత్రమైన రంజాన్ పండుగలో ప్రార్థనలు, వారు చేసే ఉపవాసదీక్షలతో . పవిత్ర మాసంలో పేదలకు సేవ చేసేలా ప్రజల్లో స్ఫూర్తిని కలిగించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్యం, కరుణ పెంపొందాలని పిలుపునిచ్చారు. అందరకీ అల్లా ఆశీస్సులు ఉండాలని కోరారు. గడిచిన ఎనిమిదేండ్లుగా తెలంగాణలో వెల్లివిరుస్తున్న శాంతి సామరస్యాలు ఈ ఏడాది కూడా కొనసాగే విధంగా ముస్లింలు ప్రార్థనలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా రంజాన్ పండుగ నిర్వహిస్తున్నారన్నారు. మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వస్తుందని, రాబోయే రోజుల్లో మరింత ఎక్కువ కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు.

# మండల కేంద్రంలో కంటి వెలుగు ప్రారంభం



**ములకలపల్లి, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** మండల హెడ్ క్వార్టర్ లో కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ భద్రం,జడ్పీటీసీ సున్నం నాగమణి , స్థానిక ఎంపీటీసీ మెహరా, ఎంపీడీఓ హాజరై క్యాంపును ప్రారంభించినారు.ఇప్పటివరకు మొత్తం 10 గ్రామపంచాయతీలలో కంటి వెలుగు కార్యక్రమం పూర్తి అవ్వగా రెండు పంచాయితీలలో ప్రస్తుతం పరీక్షలు జరుగుచున్నవి. కంటి వెలుగు కార్యక్రమం ప్రస్తుతం ములకలపల్లి మండలం వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నది.

# రుద్రంపూర్ మృతులకు ఘన నివాళి



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి) :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ ఏరియాకు చెందిన తండ్రి కుసుమ మల్లేష్, కుసుమ అవినాష్ మృత దేహాలవద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ నాయకులు జి.వీరాస్వామి, సముద్రాల సుధాకర్ తదితరులు నివాళులర్పించారు. మృతదేహాలపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ పెద్దను, కుటుంబాన్ని ఆదుకోవాల్సిన కుమారుడు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు భవిషత్తులో ఏ ఆపద వచ్చిన అండగా వుండి ఆదుకుంటామని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# రంజాన్ సందర్భంగా చీరల పంపిణీ



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 21(మనం న్యూస్) :** మండలంలోని వెంకటగిరి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1, ఫేస్ 2, కోట నారాయణ పురం కాలనీ లో ముస్లిం సోదరీ మణులకు కాంగ్రెస్ జిల్లా నాయకులు బైరు హరినాథ్ బాబు ఆధ్వర్యంలో 200 మంది ముస్లిం సోదరీమణులకు చీరల పంపిణీ చేయడం జరిగింది. దీనిని ఉద్దేశించి మాట్లాడుతూ ముస్లిం సోదరులు సోదరీమణులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి , కాలనీలోని నివసించే ప్రజలు కులమతాలకతీతంగా కలిసికట్టుగా జీవిస్తూ ఒకరినొకరు పరస్పరం గౌరవించుకోవాలని కోరారు ఈ కాలనీల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరి వెంకటనారాయణ, యాసిన్, జాఫర్, మౌలాలి, జబ్బార్, సంగాని వెంకటేష్, దగ్గుపాటి ముత్తెశం, చిన్నబోయిన సైదులు, మేనాల వెంకట్ కాలె నాగరాజు, బైరు ఉపేందర్, బైరు పుల్లారావు, రషీద్, కిరణ్ మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కాటన్ మిల్లులో అగ్ని ప్రమాదం



**సుజాతనగర్, ఏప్రిల్ 21(మనం న్యూస్) :** సుజాతనగర్ మంజిత్ కాటన్ మిల్లు లో అగ్ని ప్రమాదం జరిగింది. దట్టమైన పొగలు మిల్లును చుట్టుముట్టాయి. కన్వేర్మెంట్ బెల్ట్ ఓవర్ హీట్ వలన ఈ ప్రమాదం జరిగింది. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. 20 క్వింటాల పత్తి దగ్ధమైంది. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. సంఘటన స్థలాన్ని పండగ తిరుపతి రావు సందర్శించారు.

# కాంట్రాక్ట్ అధ్యాపకుల మెడికల్ బదిలీలలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

## –అధ్యాపకులను కొనసాగించి,జూన్ లోనే రేన్యూవల్ ఆర్డర్ ఇవ్వాలి
## –యస్‌యఫ్‌ఐ, డివైయఫ్‌ఐ రాష్ట్ర కమిటీల అధ్వర్యంలో విద్యాశాఖ మంత్రికి వినతి

**ఖమ్మం ఏప్రిల్ 21(మనం న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకుల మెడికల్ బదిలీలలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని, బదిలీల వల్ల డిస్టఫ్ అయిన గెస్ట్ అధ్యాపకులను కొనసాగించి, జూన్ లోనే వారికి రేన్యూవల్ ఆర్డర్ ఇవ్వాలని,విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర నాయకులు రజినీకాంత్, శ్రీకాంత్, ఎండి.జావేద్ లు డిమాండ్ చేశారు. స్థానిక హైదరాబాద్ లోని విద్యాశాఖ మంత్రి నివాసంలో యస్.యఫ్.ఐ,డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీల అధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కాంట్రాక్ట్ లెక్చరర్స్ మెడికల్ బదిలీలలో ఇష్టానుసారంగా కొన్ని అవకతవకలు జరిగాయని, ఫలితంగా అనేక కళాశాలలో వచ్చే విద్యాసంత్సరం నాటికి విధ్యార్థులకు క్లాసులు చెప్పడానికి లెక్చరర్స్ కొరత ఏర్పడుతుందని తెలిపారు. ఉదాహరణకు ములుగు జిల్లా వాజేడు జూనియర్ కళాశాలలో ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్స్ అందరు బదిలీ అయ్యారని మరి వచ్చే విద్యాసంవత్సరానికి విధ్యార్థులకు క్లాసులు ఎవరూ చెప్తారని, ఎవరినీ చూసి విద్యార్దులు కళాశాలలో చేరుతారని వారు ప్రశ్నించారు. ఫలితంగా కలశాల మూతబడి పరిస్థితికి వస్తుందని, ఇంకా చాలా కళాశాలలో ఈ పరిస్థితి ఉందనీ, భవిష్యత్ లో



పేద,గిరిజన,ఆదివాసీ విద్యను దూరం చేసినట్లు అవుతుందని వారు తెలిపారు.వెంటనే కాంట్రాక్ట్ లెక్చరర్స్ మెడికల్ బదిలీలలో జరిగిన అవకతవకలపై సమగ్రమైన విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈ బదిలీల వల్ల చాలా కాలేజీలలో ఎప్పటినుండో పనిచేస్తున్న అతిధి అధ్యాపకులు డిస్టఫ్ అయ్యారని వారిని యధావిధిగా కొనసాగించాలని, విద్య సంవత్సరం ప్రారంభంలోనే వారికి రెన్యువల్ చేయాలని వారు కోరారు. విద్య సంవత్సరం ముగిసిపోతున్న ఇంతవరకు గత,ప్రస్తుత పెండింగ్ స్కాలర్ షిప్స్,రియాంబర్స్ మెంట్,హాస్టల్స్ మెస్ చార్జీలు పెండింగ్ లో ఉన్నాయని,వెంటనే వాటిని విడుదల చేయాలని,వి పత్రంలో పేర్కొన డిమాండ్స్ అన్ని విద్యాశాఖ మంత్రి స్పందించి వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

# అన్నదానం నిర్వహించిన కార్పొరేటర్లు



**ఖమ్మం, ఏప్రిల్ 22(మనం న్యూస్) :** మామిళ్ల గూడెం సాయిబాబా టెంపుల్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ కార్పొరేటర్లు గురువారం నిర్వహించారు. 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, 45 వ డివిజన్ కార్పొరేటర్ బుడిగెం శ్రీను, 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ పాల్గొని భక్తులకు అన్న దాన నిర్వహించారు.



# శ్రీ చైతన్య స్కూల్‌లో ఐదో తరగతి విద్యార్థులకు స్నాతకోత్సవం

**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్) :** స్థానిక మామిళ్ల గూడెం లోని శ్రీ చైతన్య స్కూల్ నందు శుక్రవారం 5 వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు స్నాతకోత్సవం నిర్వహించారు. దీనికి గాను పిల్లలు భవిష్యత్తులో ఇంకా మంచి మంచి బహుమతులను అందుకోవాలని, వారి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, పిల్లలందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని డైరెక్టర్ శ్రీవిద్య సందేశం ఇచ్చారు . అనంతరం పిల్లలందరూ చక్కటి నృత్య ప్రదర్శనతో అలరించారు. అనంతరం పిల్లలందరికీ పట్టాలు,ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , డీజీఎం చేతన్ , ఆర్ ఐ జయప్రకాష్, ప్రిన్సిపాల్ నీరజ, అకాడమీ కోఆర్డినేటర్ నాగేందర్, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ పార్వతి, ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ గౌతమి, డీన్ అఖిల్ రాజ్,ప్రైమరీ ఇన్చార్జి ఝాన్సీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతంలో పెరిగి... ఉన్నత స్థానానికి ఎదిగి...

## గవర్నమెంట్ న్యాయవాదిగా పెనుబల్లి రమేష్ నియామకం
## – గిరిజనలకు న్యాయ సలహాలు అందించడంలో తనకంటూ ఒక గుర్తింపు

**దమ్మపేట, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** మారుమూల గిరిజన గ్రామ ప్రాంతాల్లో పుట్టి, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి, గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న న్యాయ సమస్యలను తీర్చాలన్న సిద్ధాంతంతో అంచలంచలుగా ఎదిగి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని న్యాయవాదిగా ఎదిగి ఎన్నో న్యాయ సమస్యలను పరిష్కారం చూపి గిరిజనులలో ప్రత్యేక గుర్తింపు సాధించుకున్న దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామానికి చెందిన న్యాయవాది పెనుబల్లి రమేష్ ఇప్పుడు తన న్యాయ సేవలో మరొక అడుగు ముందుకు పడింది. దమ్మపేట మండలం ఏజెన్సీ ప్రాంతం లోని అంకంపాలెం గ్రామంలో ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన పెనుబల్లి రమేష్ హైకోర్టులో న్యాయవాదిగా ఎనీ మీది సంవత్సరాలు న్యాయవాదిగా పని చేస్తున్నారు. అతను న్యాయ సేవలో ఎంతోమంది గిరిజనులకు న్యాయ సలహాలు అందించడమే కాకుండా న్యాయవాదిగా అనేక కేసుల్లో విజయం సాధించాడు. అతని క్రమశిక్షణ గుర్తించిన న్యాయశాఖ అనతి



కాలంలోనే అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ నియామకం చేసింది. చదువుతున్న రోజుల్లో నుండే తమ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై తన తండ్రి చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ఎలాగైనా గిరిజనులకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో న్యాయవాదిగా ఎదగాలన్న తన కోరికను నెరవేర్చుకొని ఇప్పుడు గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్ గా నియమితులు అవ్వటం దమ్మపేట మండలానికి కీర్తిని తీసుకురావడం జరిగింది గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్ గా పెనుబల్లి రమేష్ నియమితులవ్వడం పట్ల మండల ప్రజలు గిరిజనులు శ్రేయోభిలాషులు స్నేహితులు ప్రజల హర్షం వ్యక్తం చేశారు



# వివోఏల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చీమల సంఘీభావం

**ఇల్లందు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఇల్లందు ఐకెపిలో వివో లుగా విధులు నిర్వహిస్తున్న వివో ఏలు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మెకు శుక్రవారం సంఘీ భావం తెలిపిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు ఐకెపిలో గత దశాబ్ద కాలంగా కనీస వేతనం కూడా లేకుండా వివో ఏ లుగా విధులు నిర్వహించిన మహిళలను ఐకేపీ వివోఏ లను సెర్ఫ్ ఉద్యోగులు గుర్తించాలని,కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని . తెలంగాణ ప్రభుత్వం వీవోఏ కా న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం లో ఐకేపీ వివోఏ లు వెట్టి చాకిరీ చేస్తున్నారని విమర్శించారు, రాష్ట్ర వ్యాప్తంగా వివోఏ ల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ఐక్యంగా సమ్మె చేస్తున్నారని విజయం తథ్యం అని పేర్కొన్నారు,సెర్ఫ్ ఉద్యోగులు గా గుర్తించాలి.కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి.పది లక్షల రూపాయల సాధారణ, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ఫ్ గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ప్రతి నెలా వేతనాలు వ్యక్తి గత ఎకౌంటు లో వేయాలని, ఆన్లైన్ పనులు చేయించ వద్దని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు దొడ్డ డేనియల్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ తిలక్ నగర్ సర్పంచ్ దనసరి స్రవంతి. ధనసరి రాజు ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి పూలేం శ్రీరాములు ఆర్ఎం కిరణ్ భాను శ్రీను భూక్య వీరన్న ఆలయం రవి బర్ల రామ్మూర్తి పుంజా బాలకృష్ణ వెంకన్న మదర్ లతో పాటు ఐకెపి విఓఏలు నవ్య, మోతిలాల్,, ప్రమీల, వసంతరావు, లత, సుల్తానా, వీరాబాయి, సునీత, సురేష్, నాగమణి, నరేష్, తాళ్లూరి కృష్ణ, రామ, భులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ టిపి పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ కిట్టు పంపిణీ

## వైయస్సార్ టిపి పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి తుంపాల కృష్ణమోహన్

**ఖమ్మం, ఏప్రిల్ 21 (మనం న్యూస్ ) :** ఖానాపురం వైయస్సార్ టిపి పార్టీ కార్యాలయంలో రంజాన్ పర్వదినం సందర్భంగా వైయస్సార్ టిపి పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి తుంపాల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ పవిత్రమైన రంజాన్ ను ముస్లిం సోదర సోదరీమణులు అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు . వైయస్సార్ టిపి పార్టీ అధినేత షర్మిలమ్మ అధికారంలోకి వస్తే బడుగు , బలహీన వర్గాల ప్రజలందరికీ న్యాయం జరిగిందని అన్నారు . స్వర్గీయ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి గారు జీవించి ఉన్నప్పుడు ముస్లింలకు కొన్ని ప్రత్యేక ప్రభుత్వ పథకాలను తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు . ఎంతోమంది ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు అని కొనియాడారు . షర్మిలమ్మ తోనే రాజాధికారం వస్తుందని , మీ యొక్క సహాయ , సహకారాలు మరియు ఆశీస్సులు ఎల్లవేళలా షర్మిలమ్మ కు ఉండాలని , మీ అభిమానం ఉన్నంతవరకు ప్రజల సమస్యలపై పోరాడుతుందని అన్నారు . ఈ సందర్భంగా వచ్చిన ముస్లింలు వైయస్సార్ టిపి



పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి పలు సేవా కార్యక్రమాలను చేయడం పట్ల హర్షం వ్యక్తం వేశారు . ఈ కార్యక్రమం లో ఖమ్మం అసెంబ్లీ బూత్ కన్వీనర్ మద్రి శ్రీనివాస , నగర ప్రధాన కార్యదర్శి ఖిం సత్యనారాయణ మరియు మహిళ నాయకురాలు వనపర్ల అరుణ ఇంకా పెద్దయెత్తున మహిళలు తరలివచ్చారు .

# ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు



**మహబూబాబాద్, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి):** ఆర్గనైజ్డ్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న 8 మంది ముఠా సభ్యులలో 5 గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 5 మొబైల్ ఫోన్స్ 8 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు. శుక్రవారంనాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ మరియు మహబూబాబాద్ టౌన్ పోలీసు వారు గత కొన్ని రోజులుగా క్రికెట్ బెట్టింగ్ పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశారని అందులో భాగంగా నమ్మదగిన సమాచారంతో చట్టవిరుద్ధంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వ్యక్తులపై మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీస్ మరియు మహబూబాబాద్ టౌన్ పోలీసు వారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీసు స్టేషన్ పరిది లో దాడులు నిర్వహించి క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 8 మంది ముఠా సభ్యులలో 5 గురుని అరెస్టు చేయగా, మిగతా ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. బెట్టింగ్లో ప్రధాన నిందితుడిగా ఉన్న గుంటూరు జిల్లాకు చెందిన వంగినేని చిరంజీవి , పోశం శ్రీనివాస్, గంజి చైతన్యా భూకీలుగా వ్యవహరిస్తూ చైన్ లింకింగ్ సిస్టం ద్వారా బెట్టింగ్ ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు, విజయవాడ, తెలంగాణలోని మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలలో వీరు బెట్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన కాట సుధాకర్, శ్రీకాంత్ యాదవ్, బత్తిని ఉదయ్, మల్లం వంశీకృష్ణ, ఎండి రిజ్వాన్లు ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ జరిగే సమయంలో సింగినిడి చిరంజీవికి ఫోన్ చేసి రేటింగ్ తెలుసుకుంటారు. తర్వాత వాళ్లకు నచ్చిన జట్టు మీద బెట్టింగ్ కాయగా సింగిరెడ్డి చిరంజీవి వీరు చెప్పిన జట్టుమీద ఎంత డబ్బులు బెట్టు పెట్టారు నోట్ చేసుకోవడం జరుగుతుంది. బెట్టింగ్ కు సంబంధించిన నగదును ఖమ్మం వాస్తవ్యుడైన గంజి చైతన్య మహబూబాబాద్ పట్టణముకు వచ్చి ఈ ప్రాంతానికి చెందిన కాట సుధాకర్, శ్రీకాంత్ యాదవ్, బత్తిని ఉదయ్, మల్లం వంశీకృష్ణ, ఎండి రిజ్వాన్ల నుండి నగదు తీసుకుని ఏపీ స్టేట్ కు చెందిన పాశం శ్రీనివాస్ కు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోశం శ్రీనివాస్ సింగినీడి చిరంజీవి భుకికి ఇవ్వడం జరుగుతుందని ఈ విధంగా గత కొంతకాలంగా కొనసాగడం, బెట్టింగ్ లో భాగంగా గెలిచిన వ్యక్తికి ఇదే క్రమంలో డబ్బు అందజేయడం జరుగుతుందని అన్నారు.

**బెట్టింగ్ ఏ రూపంలో ఉన్న ఉపేక్షించేది లేదు :**

పేకాట, కోడిపందాలు, పట్టా, మట్కా, ఆన్ లైన్ ఆఫ్ లైన్ బెట్టింగ్ లకు హబూబాబాద్ జిల్లాలో చోటు లేదని గతంలో రిజ్వాన్, సుధాకర్ మరియు వంశీ లపై రెండుసార్లు ఐపీఎల్ బెట్టింగ్ సంబంధించి కేసులు నమోదు చేయడం జరిగిందని, ఈసారి వీరిపై షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని, దీనికి ప్రత్యేక, పరోక్ష సంబంధాలు కలిగి ఉన్న ఎంతటి వారైనా చర్యలు తప్పవని వారందరిపై షీట్స్ ఓపెన్ చేయటం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. అమాయక పేద, మధ్య తరగతుల ప్రజలను బెట్టింగ్ రూపంలో దోపిడీ చేస్తున్న వారిపై పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు.

## వివోఏల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వానికి పతనం తప్పదు

### – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య



**గార్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** చాలి చాలని వేతనాలతో స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్న వివోఏల సమస్యలను పరిష్కరించుకుంటే ప్రభుత్వానికి పతనం తప్పదని మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం(సిఐటియు) రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్లో వివోఏలు చేపట్టిన నిరవాధిక దీక్ష శుక్రవారం ఐదో రోజుకు చేరుకున్న సందర్భంగా చెవిలో పువ్వులతో వినూత్నంగా నిరసన చేపట్టారు.ఈ దీక్షలో సంఘిబావంగా పాల్గొన్న కోరం కనకయ్య మాట్లాడుతూ వివోఏలకు నెలకు 26 వేల రూపాయల వేతనాలు చెల్లించి,పని భారం తగ్గించి, అర్హులైన వారిని సిసి లుగా ప్రమోషన్ లు కల్పించాలని డిమాండ్ చేశారు.వివోఏల కు పది లక్షల భీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని భావించిన కార్మికుల కు ప్రభుత్వం మొండి చెయ్యి చూపుతుందని వివోఏల సమస్యలను పరిష్కరించకుంటే సియం కేసీఆర్ కు రాజకీయాలలో శాశ్వత విశ్రాంతి ఇవ్వడం తప్పదని హెచ్చరించారు. సంఘిబావం తెలిపిన వారిలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మి, మాజీ ఎ యం సి చైర్మన్ బి.నాగేశ్వరరావు, జిల్లా, నియోజకవర్గ నాయకులు జి.వెంకటరెడ్డి, బి.సురేష్, బి.రవి,బి.రాంసింగ్, పాషా,పఠాన్, నాగరాజు తదితరులు ఉన్నారు. దీక్ష లో పాల్గొన్న వారిలో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, వివోఏల సంఘం రాష్ట్ర కార్యదర్శి కందుల శోభ, నాయకులు బి.ఉమా,యం.వినోద,జ్యోతి,అనిత, లక్ష్మి,అరుణ, విజయ్ కుమార్, సైదులు, శ్రీనివాస్ ఉన్నారు

# ఇనుగుర్తి అభివృద్ధికి చర్యలు : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి):** నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఇనుగుర్తి మండల అభివృద్ధి కొరకు చేపట్టనున్న పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇనుగుర్తి మండలం కు 108 అంబులెన్స్ కేటాయించడం జరిగిందన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు పెంచాలన్నారు. సబ్ సెంటర్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, 15 లక్షలతో ప్రతిపాదనలు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో పంపించాలన్నారు.అలాగే గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షలతో ప్రతిపాదనలు అందజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలను 12 లక్షలతో చేపట్టాలన్నారు. జూనియర్ కళాశాల నిర్మాణానికి ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే 8,9 తరగతుల విద్యార్థిని విద్యార్థులకు రాబోయే విద్యా సంవత్సరానికి సైకిళ్లు అందజేయాల్సి ఉన్నందున ముందుగానే తెప్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశాలకు, పశు వైద్య సేవలు అందేందుకు అధికారులు కృషిచేయాలన్నారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ.సన్యాసయ్య, జిల్లా వైద్యాధికారి హరీష్ రాజు, మహిళా శిశు సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, పంచాయతి అధికారి ధన్ సింగ్, విద్యాశాఖ అధికారి రామారావు, తహసీల్దార్ అబిద్ తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం



**కురవి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** కురవి మండలం కాకులబోడు తండా గ్రామపంచాయతీ లో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ గుగులోతు కౌసల్య తో కలిసి కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు గుగులోతు రవినాయక్,పార్టీ అధ్యక్షుడు భద్రునాయక్,ఉప సర్పంచ్ వీరేందర్, నేరడ గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లెపాక మధు, లింగన్న,మల్చూర్,కిషన్,కార్యదర్శి, సురేష్, డాక్టర్లు, ఏఎన్ఎం శోభ,ఆశ కార్యకర్తలు,అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు, సెంటర్ నిర్వహణపై అవగాహన



**కురవి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఈరోజు కురవి మండలం లో వరి ధాన్యం కొనుగోలు, సెంటర్ నిర్వహణపై సంబంధిత సెంటర్ ఇన్చార్జిలు మరియు కంప్యూటర్ ఆపరేటర్లకు మండల వ్యవసాయ అధికారి ఆధ్యర్యలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వరి ధాన్యంలో పాటించవలసిన నాణ్యత ప్రమాణాలు, నియమాలు , నిబంధనలు లపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్ మండల తహసీల్దార్ ఇమ్మనుఎల్ , ఎంపీడీవో ,ఏపీఎం పీఏసీఎస్ సీఈఓ లు ,ఐకెపి సీసీ లు కంప్యూటర్ ఆపరేటర్లు మరియుఅఉ్ఞలు రమేష్, దేవా, రాజేశ్వరి, లయ, శిరీష పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ బ్యాట్ అందజేత



**గార్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** గార్ల మండల కేంద్రంలోని యువకుల కోరిక మేరకు ఇల్లందు నియోజకవర్గ నాయకులు భూక్యా సంజీవ్ నాయక్ సహకారంతో గార్ల యువతకు క్రికెట్ బ్యాట్ తోపాటు టెన్నీస్ బాల్ ను సేవాలాల్ యువసేన మండల అద్యక్షులు గుగులోత్ సాయి కుమార్ శుక్రవారంనాడు అందించారు.అనంతరం గార్ల పట్టణ యువత భూక్య సంజీవ్ నాయక్ కు సాయి కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల పట్టణ యువత నవీన్, నాగరాజు, కోటేష్ ,సాయి సతీష్, రాము, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన దీక్షకు తరలి రావాలి



**గార్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలో జరగనున్న నిరుద్యోగ నిరసన దీక్షకు యువత నిరుద్యోగులు వేలాదిగా తరలిరావాలని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ ఎంపీటీసీ మాలోత్ వెంకట్ లాల్ లు పిలుపునిచ్చారు. శుక్రవారంనాడు స్థానిక గార్ల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రగల్భాలు పలికిన బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం నిరుద్యోగ భృతి కూడా ఇవ్వలేదనిఅన్నారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర యువత నిరుద్యోగుల పక్షాన నిలబడి వారికి అండగా కాంగ్రెస్ పోరాడుతోందన్నారు. నిరసన దీక్షకు యువత వేలాదిగా వచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శంషాద్ బేగం, బానోత కమల, జవహర్ లాల్ నెహ్రూ ,బాపనా పల్లి సుందర్, పళ్ళ నర్సయ్య, మరెడ్డి రమేష్, మలొత్ భావ్ సింఘ్, బీమా నాయక్, గుగులోత హరి, విఠల్, అస్మత ,రాము తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలి

## – పెండింగ్ కేసులపై నెల వారి నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్



**మహబూబాబాద్, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి):** జిల్లా లోని ఆయ పోలీస్ స్టేషన్ల లో నమోదు అవుతున్నా కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ద్వార పారదర్శకమైన విచారణ చేపట్టాలని , కేసు నమోదు నుండి చార్జి షీట్ వరకు ప్రతి అంశాన్ని కూలంకుషంగా పరిశీలించి ఫైనల్ చేయాలనీ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు సిబ్బంది నిరంతరం కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశించారు.శుక్రవారంనాడు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో బాగంగా పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి, ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని అన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలని, పెండింగ్ లో ఉన్న దొంగతనం కేసులలో పురోగతి సాధించాలని అదేశించారు. కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలనీ, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని అన్నారు. సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. నాన్ బేయిలబుల్ వారెంట్ లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని అదేశించారు. రోడ్డు ప్రమాదాలు ,సైబర్ నేరాల నియంత్రణ గురించి పోలీస్ కళా బృందం ద్వారా గ్రామాలలో ప్రజలకు విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బ్లూ కోలట్స్ సిబ్బందితో నిరంతరాయంగా ప్రోయాక్టివ్ గా గస్తీ నిర్వహించాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అదించడానికి అదికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తూ ఉండాలనీ సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు దారుని పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని, ప్రతి పిర్యాదుపై పారదర్శకంగా విచారణ చేపట్టి వెంటనే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ జొగుల చెన్నయ్య,మహబూబాబాద్ ఇంఛార్జి డిఎస్పీ రమణ బాబు,ఎస్.బీ ఇన్స్పెక్టర్ ఫణిధర్, డి.సి.అర్.బి ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్ , సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జిల్లా పరిధి సీఐలు, ఎస్ఐలు ఐటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలీలు అన్ని రంగాలలో రాణించాలి...

## – పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న



**మరిపెడ, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** పద్మశాలి కులస్తులు సాంఘిక, ఆర్థిక , రాజకీయలతో పాటు అన్నిరంగాలలో రాణించాలని పద్మశాలి సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న అన్నారు.శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు దిగజార్ల శ్రీనివాస్ అధ్యక్షతన పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వేముల వెంకన్న హాజరై మాట్లాడారు. పద్మశాలి కులస్తు లకుఅన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలన్నారు .తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో పద్మశాలి సంఘం కులస్తులే ఉన్నారన్నారని ఆయన తెలిపారు.జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో తమకు సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలనిపిలుపునిచ్చారు .పద్మశాలి కులస్తులు ఐక్యంగా ఉండి ఎంతటి జటిలమైన సమస్యనైనా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఐక్య పోరాటాలతోనే తమ హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో పద్మశాలీల సత్తా ఏమిటో చూపెడతామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.ఈ సమావేశానికి జిల్లాలోని 18 మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పద్మశాలి సంఘం సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మలకు హాజరై అనంత లోకాలకు..

## – గుండెపోటుతో భద్రాద్రి కొత్తగూడె జిల్లా వాసి మృతి

## – మరిపెడ మండలం వీరారంలో ఘటన...



**మరిపెడ, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** స్నేహితులతో కలిసి వచ్చి దశ దిన కర్మలకు హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల వీరారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన కోటపాటి విజేందర్ (35) తన స్నేహితులతో కలిసి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామంలోని దశ దిన కర్మలకు హాజరయ్యారు. ఈ క్రమంలో విజేందర్ మల విసర్జనకు 'ఆరుబయటకు వెళ్లాడు. ఎంతకు తిరిగి రాకపోవడంతో తోటి మిత్రులు వెళ్లి చూసేసరికి విజేందర్ గుండెపోటుతో అక్కడ కుప్పకూలి మృతి చెందాడు. మృతుని భార్య ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా ఇద్దరు పిల్లలు ఉన్నట్లు అతని స్నేహితులు తెలిపారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**కురవి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** కురవి మండల కేంద్రంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఇఫ్తార్ విందుకు హాజరు అయి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు గుగులోతు రవినాయక్, కురవి ఎంపీటీసీ చిన్నం భాస్కర్, సీనియర్ నాయకులు నూతక్కి నరసింహా రావు,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మాలోత్ సూర్య,యూత్ మండల నాయకులు బాణోత్ గణేష్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

# హమాలీలందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



**గార్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** హమాలీలందరికి భవన నిర్మాణ కార్మికుల వలె వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందజేయాలని హమాలి సివిల్ సప్లై రాష్ట్ర నాయకులు అంబటి వీరస్వామి, మానుకొట జిల్లా అధ్యక్షులు రేఖం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.హమాలి కార్మికులకు చలో లేబర్ కమిషన్ ఆఫీస్ ధర్నా ఈ నెల ఏప్రిల్ 29న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం గార్లలో గోడ పోస్టర్లు ఆవిష్కరణ సిఐటియు ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. అనంతరం చలో కార్యక్రమాన్ని ఉద్దేశించి హమాలి సివిల్ సప్లై రాష్ట్ర నాయకులు అంబటి వీరస్వామి మానుకోట జిల్లా అధ్యక్షులు రేఖం శ్రీనివాస్ అమాలి కార్మికుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ హమాలీలందరికి భవన నిర్మాణ కార్మికుల వలె వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందజేయాలని, 50 కేజీల మించిన బరువు నిషేధించాలని పనిగంటలు పని భద్రత గుర్తింపు కార్డులు కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని ప్రమాద బీమా ఆరోగ్య బీమా ఇళ్లస్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరారు. ఏప్రిల్ 29 చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాని జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ అమాలి వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు పిలుపు ఇవ్వడం జరిగినదని, హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కందునూరు శ్రీనివాస్, అమలి మేస్త్రీలు మల్లయ్య, సర్వర్, ఇస్తారు, బిక్షం ,సర్వయ, సాయి, కోట ,శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

# కంటి వెలుగును వినియోగించుకోవాలి..

## – జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**మరిపెడ, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** కంటి వెలుగు కార్యక్రమం ఒకవరమని, కంటి వెలుగులో పరీక్షలు చేయించుకోవాలని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు.శుక్రవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బిఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గ యువనేత రవిచంద్ర, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్ తో కలిసి నవీన్ రావు ప్రారంభించారు. రాష్ట్రంలో కంటి జబ్బులతో బాధపడుతున్న వారి జీవితాల్లో తెలుగు నింపేందుకు సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన మహత్తర కార్యక్రమం కంటి వెలుగు అని అన్నారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చే వాటికి అన్ని విధాల పరీక్షలు నిర్వహించడం, దగ్గర, దూరపు చూపు పరీక్షలు చేసి కళ్ల అద్దాలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేయడం జరగుతుందన్నారు. కంటి వెలుగు ప్రాధాన్యత గురించి విస్తృత ప్రచారంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కంటి, వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి, మాజీ ఎంపీపీ తాళ్లపల్లి రాణి, బిఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి రఘు, కుడితి మహేందర్ రెడ్డి, రాగం రమేష్, గండి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నుండే నిరసన సెగ



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** మహబూబాబాద్ పట్టణ శివారులోని 9. 10, వార్డులో ని శనిగపూరం, బోడ తండాలో నూతనంగా 50 లక్షల రూపాయల తో చేపట్టే నిర్మాణపు పనులకు పరిశీలించ వచ్చిన ఎమ్మెల్యే శంకర్ నాయక్ నీ తండవాసులు చుట్టుముట్టారు. మా తండాలో మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ నిలదీశారు..గత 10 సంవత్సరాల నుండి ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోలేదని, రహదారులు అధ్వనంగా వున్నాయని అనేకసార్లు చెప్పిన పట్టించుకోలేదని .గతంలో పనిచేసిన ఎమ్మెల్యే శ్రీ రాం భద్రయ్య ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందని .అప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆధికారపార్టీ నాయకలు అరోపించారు..ఎలక్షన్ సమయం దగ్గర కి రావడంతో గ్రామంలోకి వస్తున్నారని ..మా సమస్యల ను పరిష్కరించకపోతే గ్రామంలోకి రావద్దు అంటూ తండ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే శంకర్ నాయక్ హమి ఇచ్చి అక్కడి నుండి జారుకున్నారు. పనులను శనిగపురం, బోడ తండాలో పరీశీలించడానికి వచ్చిన ఎమ్మెల్యే కు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నుంచే నిరసన సెగ తగిలింది...



## వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన ఎంపీపీ ఈదురు రాజేశ్వరి

**పెద్దవంగర, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను పాక్స్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తో కలిసి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ప్రారంభించారు, శుక్రవారం రోజున మండలంలోని చిట్యాల మరియు బావోజితండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల ద్వారా గ్రామాలలోని రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర ప్రభుత్వమే కల్పిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో చిట్యాల సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, బావోజి తండ సర్పంచ్ బానోత్ జమున, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, ఎమ్మార్వో రమేష్ బాబు, పాక్స్ వైస్ చైర్మన్ పాకనాటి పద్మ ఉపేందర్ రెడ్డి, సీఈఓ మురళి, ఆర్ఐ లష్కర్, జలగం శేఖర్, రాపోలు సుదర్శన్, సోమన్న, హరీష్, దేశెట్టి మహేష్, శివయ్య, విజయపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## కులమ అతీత నాయకుడు కేసీఆర్

### – బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదుల్ ఐలయ్య

**పెద్దవంగర, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** రాష్ట్రంలో అన్ని కులాలకు మతాలకు అతీతమైన నాయకుడు ఒక్క కేసీఆర్ అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులు ఐలయ్య అన్నారు, శుక్రవారం రోజున మండలంలోని పార్టీ కార్యాలయంలో రంజాన్ పండుగ పురస్కరించుకుని ముస్లిం సోదరులకు దుస్తుల కిట్టును పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ మన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సొంత ఖర్చులతో మండలంలోని ముస్లిం సోదరులకు 50 మందికి దుస్తులు పంపించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్, గద్దల వెంకన్న, బోనగిరి లింగమూర్తి, ఎస్ కే సైదులు, సత్తార్, ఫరీదా, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కందాళ

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 22(మనం న్యూస్) :** అంబేద్కర్ యువజవ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి బెల్లం వేణు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం. ఆంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సామాజిక వేత్త, సంస్కరణవాది ప్రజల మధ్య అంతరాలను చెరిపేసేందుకు కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్–3 ద్వారానే తెలంగాణను ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాతగా అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడన్నారు. ఎంతకాలం జీవించామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నది లక్ష్యం కావాలన్న అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసేలా ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు పథకం రూపొందించి దళితులు బలోపతం అయ్యేలా విశేషంగా కృషి చేస్తున్నరన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానం ప్రకారం విద్యతోనే సామాజిక, ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చని నమ్మి కేసీఆర్ రాష్ట్రంలో ఎన్నో బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అంబేద్కర్ బాటలోనే అందరూ నడుచుకోవాలన్నారు. తరునంతరం క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ సూడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి సర్పంచ్ వేమూరి విజయలక్ష్మి వీరబాబు ఉపేందర్ పిచ్చయ్య వెంకటేశ్వర్లు రాంబాబు శ్రీను వెంకన్న గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం లేదు...

### – మతోన్మాద శక్తులతో దేశానికి ప్రమాదం
### – ప్రజాపోరు ముగింపు సభలో కూనంనేని, తమ్మినేని
### – వేలాది మందితో సిపిఐ ప్రదర్శన

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 22(మనం న్యూస్ ) :** కమ్యూనిజానికి ప్రత్యామ్నాయ శక్తి ఇంత వరకు లేదని ఇక రాబోదని సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం తెలిపారు. విచ్చిన్నకర శక్తులను, మతోన్మాద శక్తులను అడ్డుకుంటామని బిజెపి వ్యతిరేక పోరాటంలో కలిసి వచ్చే ప్రగతిశీల లౌకిక వామపక్ష శక్తులను కలుపుకుని బిజెపిని గద్దె దించుతామని వారు స్పష్టం చేశారు. సిపిఐ ఖమ్మంజిల్లా సమితి చేపట్టిన ప్రజా పోరు యాత్ర ముగింపు సభ శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో జరిగింది. పెద్దతండా నుంచి తరుణి హాట్ వరకు వేలాది మందితో ప్రదర్శన నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డు పెద్దతండా వరకు అరుణ పతాకాలు చేబూని ఎర్ర చీరలు, ఎర్ర చొక్కాలు ధరించిన ప్రజలతో అరుణావర్ణమైంది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని. మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోనూ, హిందు మతంలోనూ దొంగలు పడ్డారని దేశ సంపదను కొందరు ద్రోహులకు కట్టబెడుతున్నారని మతాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శ్రమ జీవుల పక్షాన పోరాడుతున్న పార్టీలను ప్రశ్నించే వారిని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని సాంబశివరావు తెలిపారు. బిజెపిని నిలువరించే శక్తి కమ్యూనిస్టులకు ఉందని బిజెపి వ్యతిరేక శక్తులను ఐక్యం చేస్తామని ఆయన తెలిపారు. నిన్న మొన్నటి వరకు పదవుల కోసం అర్రులు. చాచిన వారు ఇప్పుడు కమ్యూనిస్టుల గురించి మాట్లాడుతున్నారని అప్పటి కమ్యూనిస్టులకు ఇప్పటి కమ్యూనిస్టులకు ఉన్న తేడా ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అవకాశ వాద రాజకీయాలకు పాల్పడే వారు విమర్శలు చేస్తే కమ్యూనిస్టులు సహించబోరని ఆయన హెచ్చరించారు. బిజెపినో, కాంగ్రెస్‌న ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెబుతున్న వారు ఎటువంటి వారో, ఎంత మేర రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారో ప్రజలు ఆలోచించాలన్నారు. డబ్బుతో డబ్బు కోసం జరిగే సమ్మేళనాలు ఏ రకం ఆత్మీయ సమ్మేళనాలో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. 100 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన కమ్యూనిస్టులు సంఖ్య పరంగా బలహీనపడవచ్చు కానీ కమ్యూనిస్టు సిద్ధాంతం అజేయం, అజరామరం అన్నారు. దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని ఈ దేశానికి, సమాజానికి ప్రమాదం ఏర్పడిన ప్రతిసారి కమ్యూనిస్టులు ముందుండి పోరాడతారని సాంబశివరావు తెలిపారు. అధికారం కోసం ప్రజా సమస్యల పరిష్కారం మా ఎజెండా అని ఆయన స్పష్టం చేశారు.

**దేశ సంపదను దోచి పెడుతున్నారు: తమ్మినేని**

దేశ సంపదను బిజెపి పెద్దలు కొందరికీ దోచిపెడుతున్నారని దీనిని నిలువరించేందుకే కమ్యూనిస్టులు పోరాడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. సిపిఐ ప్రజాపోరు యాత్రకు సంఘీభావం తెలిపిన తమ్మినేని సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించే వారికి ఈ సభ సమాధానం చెబుతుందన్నారు. ఖమ్మం రూరల్ మండల సమితి ఏర్పాటు చేసిన ఈ బహిరంగ సభ రేపటి ప్రజా ఉద్యమాలకు స్పూర్తినిస్తుందన్నారు. బిజెపి సమ న్యాయం గురించి మాట్లాడుతుందని క్రిస్టియన్లు, ముస్లింలు లేని సామాజిక న్యాయం సాధ్యమా అని తమ్మినేని ప్రశ్నించారు. బిజెపిలో నమ ధర్మం లేదని సామాజిక న్యాయం లేదని కేవలం కార్పొరేట్ శక్తులకు రోచిపెట్టడమే బిజెపి ఎజెండా అని తమ్మినేని స్పష్టం చేశారు. బిజెపి ప్రైవేటీకరణ ఫలితంగా రిజర్వేషన్లు దూరమవుతున్నాయని దీనిని మధ్యతరగతి మేధావులు, వివిధ వర్ణాలకు చెందిన వారు గుర్తెరగాలన్నారు. బిసిల లెక్క తేలకుండా రిజర్వేషన్లు అమలు ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన పార్లమెంటరీ, కార్యనిర్వాహక న్యాయవ్యవస్థ సహా నాలుగింటిని కేంద్ర ప్రభుత్వం ధ్వంసం చేస్తుందన్నారు. కేంద్ర అనాలోచిత నిర్ణయాలు ప్రజలకు శాపంగా మారాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర విధులు, బాధ్యతలు స్పష్టంగా పేర్కొన్న కేంద్రం రాష్ట్రాల అధికారాలను హరించివేస్తుందన్నారు. కేసిఆరు బిజెపి తత్వం బోధపడిందని బిజెపి వ్యతిరేక పోరాటంలో ఆయన కూడా నిలిచారని తమ్మినేని తెలిపారు. అందరం ఏకం కావడం, బిజెపిని బొందపెట్టడం ఖాయమని తమ్మినేని స్పష్టం చేశారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్ రెడ్డి, యద్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణికుమార్, కొండపర్తి గోవిందరావు, పుచ్చకాయల కమలాకర్, అజ్మీర రామ్మూర్తి, మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, పుచ్చకాయలు సుధాకర్, పగిళ్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన సిపిఐ

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 22(మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండల సిపిఐ సమితి తన సత్తా చాటింది. కమ్యూనిస్టుల పైన అవాక్కులు, చేవాక్కులు పేలే వారికి ఎక్కడుంది కమ్యూనిజం అని ప్రశ్నించే వారికి సిపిఐ సత్తా ఏమిటో చూపెట్టింది. గ్రామాలకు గ్రామాలే కదిలొచ్చి మేము ఎర్రజెండా అండతోనే కమ్యూనిస్టు నాయకుల వెనక అడుగులో అడుగేస్తున్నామని చాటి చెప్పాయి. ఖమ్మం రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించి భారీ ఎత్తున పెద్దతండాకు కదిలి వచ్చారు. శుక్రవారం అక్కడి నుంచి వేలాది మందితో ప్రారంభమైన ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. పెద్దసంఖ్యలో ఎర్ర చీరలు, చేతిలో జెండాలతో కదిలి వచ్చిన మహిళా లోకం ప్రదర్శనకు ఒక పోపునిచ్చారు. ప్రధాన రహదారి మొత్తం ఎటు చూసినా అరుణ పతాకాల రెపరెపలే కనిపించాయి. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఈ ప్రదర్శనలో పాల్గొని సత్తా చాటారు. సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించినట్లుగా కమ్యూనిస్టులు ఎక్కడున్నారని ప్రశ్నించే వారికి సిపిఐ నిర్వహించిన సభ తగు సమాధానం చెప్పింది. ఏరు దాటి తెప్ప తగలేసినట్లు అవసరం తీరిన తర్వాత విమర్శించే వారి వెన్నులో ఈ ప్రదర్శన వణుకు పుట్టించింది. పాలేరు నియోజక వర్గంలో ఎవరు గెలవాలో నిర్ణయించేది మేమే అంటూ ప్రదర్శనలో పాల్గొన్న కార్యకర్తలు డప్పుకొట్టి మరి చెప్పారు. కోలాట దళాలు, డప్పు నృత్యాలు ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజానాట్య మండలి కళాకారుల విప్లవ గీతాలు, నృత్యాలు పార్టీ కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని ఇచ్చాయి. పాలేరు నియోజక వర్గంలోనే కాదు. ఖమ్మంజిల్లాలో సిపిఐ రూరల్ మండల సమితి నిర్వహించిన ఈ సభ రేపటి రాజకీయాలకు చర్చనీయాంశం కానుంది. ఆ కమ్యూనిస్టులు వేరన్న వారికి అప్పుడైనా ఇప్పుడైనా మాది ప్రజాపక్షమే పోరాటమే మా ఎజెండా అని ఈ సభ ద్వారా సిపిఐ చాటి చెప్పింది. అవకాశవాద రాజకీయాలకు పాల్పడే వారికి రాజకీయ భవిష్యత్ ఉండనివ్వబోమని ఆ బాధ్యతను ఎర్రజెండాలే తీసుకుంటాయని నాయకులు బహిరంగ సభలో తేల్చి చెప్పారు. సభ విజయవంతం కావడం కమ్యూనిస్టు శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపింది.